ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
సోమవారం 19, ఆగష్టు 2024 16 పేజీలు



6వ పేజీలో...

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



### పవిత్ర ప్రేమను చాటిచెప్పే..
# రక్షాబంధన్



ఖమ్మంకల్చరల్ ఆగస్టు18 ప్రభాతవార్త: అనురాగ బంధాల ప్రతీక పండుగ రాఖీ పౌర్ణమి. ఈ పండుగను దేశమంతటా సోదరులు సోదరి మణుల మధ్య ప్రేమ, అప్యాయతకు గుర్తుగా జరుపుకుంటారు. ఉత్తర భారత దేశంలో ఈ పండుగను రక్షాబంధన్ అని పిలుస్తారు. రక్షా అంటే రక్షణ, బంధన్ అంటే బంధం అని అర్థం. సకల వేళల తమకు రక్షణగా నిలువాలని కోరుకుంటూ స్త్రీలు తమ సోదరులకు రాఖీ కట్టి ఆశీస్సులు అందుకుంటారు.

8 లో..

- రాఖీలకు భలే గిరాకీ
- కిటకిటలాడిన నగరంలోని స్వీట్ షాప్‌లు
- సందడిగా మారిన నగర వీధులు

### అనతికాలంలోనే.. తనదైన..
# మార్క్





ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : రాజకీయంగా, సామాజికంగా, ఉద్యమాలకు ఎంతో చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా ఎల్లప్పుడూ విలక్షణం, వినూత్నమనే చెప్పాలి. ఎందుకంటే ఇక్కడి పరిస్థితులు తెలంగాణ పరిస్థితులకు సరాసరి భిన్నంగానే ఉంటాయన్నది అందరికీ తెలిసిందే. ప్రజలు, ప్రజాప్రతినిధుల్లో చైతన్యం వెల్లివిరుస్తుంటుంది. అందుకే అధికారులు ఈ జిల్లాలో పనిచేసే వారికి కొన్ని రకాల భిన్నమైన పరిస్థితులు ఎదురౌతుంటాయి. అందుకే ఖమ్మం జిల్లాలో ప్రభుత్వాధికారులుగా నెగ్గుకు రావడం అంత ఆషామాషి కాదు. కానీ, గత జూన్ 16న ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా విచ్చేసిన ముజామిల్‌ఖాన్ అనతికాలంలోనే ఇన్ని రకాల అవాంతరాలను సునాయాసంగా ఎదుర్కొన్నారు. గత కలెక్టర్లకు ఏ మాత్రం తీసిపోకుండా మరొక అడుగు ముందుకేసి మరీ ముగ్గురు మంత్రులున్న ఈ జిల్లాలో వారితో నిత్యం సమన్వయం చేసుకుంటూ జిల్లాలో పాలనను గాడిన పెట్టగలిగారు.

8 లో..

- జిల్లా పాలనలో కలెక్టర్ ముజామిల్‌ఖాన్ ముద్ర
- ముగ్గురు మంత్రులతో సమన్వయంగా ముందడుగు
- అధికారులను జవాబుదారీగా ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చుతున్న అధికారి
- అలసత్వం, అక్రమాలు చేసే అధికారులకు సరెండరే

### వైద్య ఆరోగ్యశాఖకు..
# అవినీతి చెదలు

- కాసులకు కక్కుర్తి
- అక్రమాలకు అనుమతులు
- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని సరెండర్ చేసిన కలెక్టర్

ఖమ్మం ఆగష్టు 18, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అవినీతి చెదలు పట్టింది. హాస్పిటల్స్ ఏర్పాటుకు, రోగ నిర్ధారణ కేంద్రాలకు, సంతాన సాఫల్య కేంద్రాలకు కనీస సౌకర్యాలు ఉన్నాయా...? లేవా, అనేది కూడా చూసేది లేదు. తనిఖీల పేరుతో డబ్బు దండుకోవడం పరిపాటిగా మారింది. జిల్లాలో ఈ ఆరోగ్య శాఖకు సోకిన అంతుచిక్కని వ్యాధికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఎట్టకేలకు శస్త్ర చికిత్సలు ప్రారంభించారు. ఇప్పటికైనా ఈ శాఖకు సోకిన అవినీతి క్రిమికీటకాలు అంతరించిపోతాయా అనేది మున్ముందు చూడాల్సిందే...!



16 లో..

# నర్సంపేట అభివృద్ధికి కాంగ్రెస్ అడ్డుకాలు

## 50 కోట్ల నిధులు వెనక్కు.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**నర్సంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త**

రాజకీయ కుట్రలో భాగంగా నర్సంపేట అభివృద్ధి నిధులను వెనక్కి మళ్లింపుపై ప్రజల్లో చర్చపెడుతామని ఇది నర్సంపేట అభివృదనఖధకి గొడ్డలిపెట్టు అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలి.ఒక ప్రభుత్వం తెచ్చిన మంచి కార్యక్రమాలను మరో ప్రభుత్వం కొనసాగించాలి. నర్సంపేట అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్‌డీఎఫ్ నిధుల నుండి 50 కోట్ల నిధులు తీసుకువస్తే వాటిని రద్దు చేసింది నేటి కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. రాజకీయ కుట్రతో తాము తీసుకువచ్చిన పనులను చేయుట ఇష్టం లేక గత 11 నెలలుగా పనులు జరపకపోవడంతో నిధులు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నియోజకవర్గానికి నిధులు తెస్తే ఉన్న నిధులను ఉపయోగించకపోగా నిధులను ఆపమని ప్రభుత్వానికి హుకుం జారీ చేసిన అసమర్థ ఎమ్మెల్యే వల్ల ఈ నిధులు వెనక్కు వెళ్లాయన్నారు. నా హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసిఆర్‌ని ఒప్పించి మెప్పించి మూడు జీవోల ద్వారా సుమారు 50 కోట్ల నిధులను తీసుకువచ్చాం. ఎస్‌డీఎఫ్ 2023-24, జీవో- 369 ద్వారా 187 పనుల కోసం 7 కోట్ల 22లక్షల నిధులు తీసుకొచ్చామన్నారు. ఎస్‌డీఎఫ్ 2023-2024, ప్రోక్ నెంబర్ 384 ద్వారా 533 పనుల నిమిత్తం 17 కోట్ల నిదులను తీసుకురావటం జరిగిందన్నారు. పై నిధులతో 2 కోట్ల 20లక్షలతో నల్లబెల్లి, నెక్కొండ, ఖానాపురం, చెన్నారావుపేటలో సెంట్రల్ లైటింగ్ కోసం 16కోట్ల 75లక్షలు నియోజకవర్గంలో 102 మహిళా సంఘాల భవనాలు, 7కోట్ల 22లక్షల నిధులు నియోజకవర్గంలోని 187 మసీదులు, చర్చ్‌లు, దేవాలయ అభివృద్ధి కోసం, అంతేకాకుండా 17 కోట్ల నిధులు నియోజకవర్గంలోని 179 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో 24 వార్డుల అభివృధ్ధికి సంబంధించిన సీసీ రోడ్లు, అన్ని కుల సంగాల కమ్యూనిటీ హాల్స్, త్రాగునీటి వసతి, రైతు వేదికలు, పాఠశాలలు అభివృద్ధి పనుల కోసం 43 కోట్ల 17 నిధులు, 827 రకాల అభివృద్ధి పనుల కోసం తీసుకురావడం జరిగింది. సుమారు 50 కోట్ల నిధులను తీసుకువస్తే వాటిని వినియోగించకుండా కుట్ర కోణంతో వెనక్కి పంపి నర్సంపేట అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వం 2023-2024 బడ్జెట్ ఆమోదించిన ఎస్‌డీఎఫ్ నిధుల నుండే తాను 3 జీవోల ద్వారా 50 కోట్ల నిధులు తీసుకొస్తే వాటిని రద్దు చేసారు. అదే బడ్జెట్ నిధుల నుండి కొత్తగా వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలకు 10 కోట్ల రూపాయలు ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయిస్తే అవి ఎలా చెల్లుబాటు అయ్యాయో కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు సమాదానం చెప్పాలన్నారు. పది కోట్ల నిధుల కోసం మంజూరై ఉన్న 50 కోట్ల నిధులను వెనక్కి వెళ్లేలా చేసిన ఘనుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇదేం పాలన, ఇది అవగాహన రాహిత్యం కదా ప్రజలు ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి దగ్గరకెళ్లి నిధులు తెచ్చే దమ్ములేని నాయకులు వచ్చిన నిధులను వెనక్కి పంపిస్తారా..? ప్రజా ప్రభుత్వం, మార్పు అంటూ నర్సంపేట ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధిని వెనక్కి తీసుకెళ్లె కుట్రలు పన్నుతారా ఇది ముమ్మాటికి ఆక్షేపణీయం. నర్సంపేట ప్రజలు విజ్ఞులు ఒక్కసారి ఆలోచించాలి. మా హయాంలో అత్యధిక నిధులని తీసుకువచ్చాం. అద్భుతమైన అభివృద్ధి చేసాం. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా తాను తెచ్చిన నిధులను అభివృద్ధి ప్రాజెక్టులను వెనక్కి పంపిస్తున్నారు. రాజకీయ కుట్రలో భాగంగా నర్సంపేట అభివృద్ధి అడ్డుకట్ట వేయటం అభివృద్ధిని కాంక్షించే నర్సంపేట ప్రజలను మోసం చేయటమే అవుతుంది. మీ అసమర్ధతకు ఖచ్చితంగా కాలం ప్రజలు తగిన బుద్ది చెబుతారు. అన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన జీవోలను అభివృద్ధి పనుల వివరాలను ప్రజలు ముందుంచుతున్నాం. మంజూరై ఉన్నప్పటికి అభివృద్ధి నిధులను వెనక్కి మళ్లించి రద్దు చేసిన ప్రభుత్వాన్ని కుట్రకు తెరతీసిన ఎమ్మెల్యేను ఏ గ్రామానికి ఆ గ్రామాన నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మంత్రి సీతక్కను కలసిన రమేష్‌నాయక్



**మహబూబాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి సీతక్కను ఎల్‌హెచ్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆదివారం ములుగు మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్‌నాయక్‌కు రాఖీ కట్టారు. అనంతరం మహబూబాబాద్ శివారు శనిగపురం వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను భూములను హైకోర్టు ఆదేశాల మేరకు సర్వే చేయించాలని మంత్రిని కోరారు. ఐటిడిఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు ఇప్పించాలన్నారు. జిల్లాలో యూనివర్సిటీ పిజి కాలేజి కొరకు 12ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని మంత్రిని కోరారు.

# సర్వాయిపాపన్నగౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

బహుజన వీరుడు, పోరాట యోధుడైన సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఆదివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో అతిసామాన్య గౌడ కుటుంబంలో జన్మించినా శిస్తు వసూళ్లలో ప్రజలను పెడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి అన్ని వర్గాల పేద ప్రజల పక్షాన నిలిచి నిజాం ప్రభుత్వాన్ని ఎదురొడ్డి పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ మహా యోధుడని కీర్తించారు. పాపన్నగౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని పోరాటయోధుని జీవిత చరిత్రను పాఠ్యాంశంగా విద్యార్థులకు బోధిస్తూ సమాజ హితం కోరిన పాపన్నగౌడ్ లక్షణాలను, ఆదర్శ భావాలను నేటితరం పుణికి పుచ్చుకునేలా కృషిచేయాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ 17వ శతాబ్ద కాలానికి చెందిన పాపన్నగౌడ్ స్వేచ్ఛ, సమానత్వం వంటి ఉన్నత ఆశయాలతో ఈ గడ్డపై జన్మించడం మనందరికి గర్వకారణమన్నారు. పాపన్నగౌడ్ జీవన ప్రయాణం పూర్తిగా వైవిధ్య భరితమన్నారు. అంతకుముందు సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్‌ను స్మరిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథులు పాడిన పాటలను అలరింపచేశాయి. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి రవీందర్, రాష్ట్ర , జిల్లాగౌడసంఘం నాయకులతోపాటు ఇతర వర్గాల నాయకులు పాల్గొన్నారు.



# రామ భక్తిని చాటిన భక్తులు

## జై శ్రీరామ్ నినాదంతో విస్తృత ప్రచారం

## జై శ్రీరామ్ వాహన స్టిక్కర్ల పంపిణీ

**ఏటూర్‌నాగారం, ఆగస్టు18, ప్రభాతవార్త :**

జై శ్రీరామ్ నినాదం ప్రతి ఒక్కరిలో నింపాలనే భావంతో మండల కేంద్రానికి చెందిన తాడూరి రఘు, దీన బాంధవస్వామి,గాదె లించారి, కత్తెర శ్రీనివాస్‌లు జై శ్రీరామ్ నినాదంతో ఉన్న 1000 వాహన స్టిక్కర్లను భక్తులకు అందజేసి రామ భక్తిని చాటుకున్నారు. స్థానిక శ్రీ సీతారామచ చంద్రస్వామివారి ఆలయంలో ఆదివారం ర్వహించిన కార్యక్రమంలో కుల ప్రముఖుల చేతుల మీదుగా జై శ్రీరామ్ నినాదం ఉన్న 1000 వాహన స్టిక్కర్లను భక్తులకు అందజేసి రామభక్తిని చాటుకున్నారు. ప్రతివారెల్లకు రామ నామం చేరవేయాలనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలవాల శ్రీనివాస్, నూక ప్రభాకర్, కోడి వెంకట్, ( పవీణ్, సూర్యనారాయణ శర్మ, విఘ్నేష్, రాజేష్, ఇంద్రకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా రక్షా బంధన్ వేడుకలు :**

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా హిందూ పరిషత్ విభాగ్ ప్రచారక్ ఆధ్వర్యంలో ఆదివారం రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హిందూ పరిషత్ విభాగ్ ప్రచారక్ కర్త విఘ్నేష్ పాల్గొని మాట్లాడుతూ రక్షా బంధన్ అందరికీ రక్ష అని సోదర భావాన్ని పెంపొదిస్తుందని ఆయన అన్నారు. హిందువులంతా ఏకమై మన సాంప్రదాయలను, సంస్కృతిని కాపాడుకోవాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రక్షా బంధన్ కట్టించుకొని రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ధర్నాకు పిలుపునిచ్చిన రైతులు

## మద్దతుగా నిలిచిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**దేవరుప్పుల, ఆగస్టు 18 ప్రభాతవార్త :**

మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు ధర్నాకు పిలుపునివ్వగా రైతులకు మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిలిచారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని రైతులు తమకు రుణమాఫీ కాలేదని ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు విన్నవించుకోగా తాను రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, మొదట రైతు రుణమాఫీకి 49,500కోట్లు అవసరం అనిచెప్పి, తిరిగి మాట మార్చి కేబినెట్లో 31వేల కోట్లు సరిపోతాయని చెప్పి మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది కేవలం 26వేల కోట్లు మాత్రమేనని, ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17వేల కోట్లు మాత్రమేనని, ఈవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాటమార్చి రైతులను మోసం చేస్తుందని, రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమపార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, అలాగే ఈ సందర్భంగా రైతులు పిలుపునిచ్చినటువంటి ధర్నాకు తాను మద్దతు తెలుపుతున్నానని, ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతులపట్ల చిన్నచూపు చూస్తూనే ఉందని, పాలకుర్తి నియోజకవర్గంలో కనీసం పంట పండించుకునేందుకు రైతులకు సాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీచేసి అలాగే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, యూత్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'చేతబడులు' పట్టణశివారులో 'క్షుద్రదేవతల' పూజలు

**-అమావాస్య వచ్చిందటే భయానకమే**

**-చేతబడులు చేస్తున్నారంటూ ప్రజల గగ్గోలు**

*మధిర, ఆగస్టు18 (ప్రభాతవార్త)*

వైరానది తీరం..మూడు నాలుగుదారులు కలిసే మార్గాలు...కొంత మరుగున్న ప్రదేశాలు క్షుద్రదేవతలకు ఆహారనైవేద్యాలు పెట్టే ప్రాంతాలుగా మారుతుండగా, మరికొన్ని గ్రామాలలోని ఇండ్లు, పరిసర ప్రదేశాలలో మనిషిని మానసికంగా చిత్రహింసలకు గురిచేసే క్రియగా భూతమాంత్రికులు చేసే 'విచిత్ర మంత్రాల చేతబడుల పూజలకు నిలయాలుగా మారుతున్నాయి...అమావాస్య రోజు వస్తుందంటే చాలు ఈప్రాంతాల్లో అర్ధరాత్రులు ఈతంతు జరుగుతుందనడంలో సందేహం లేదు... పోలీస్‌లు కళాజాతా ప్రదర్శనలతో చేస్తున్న అవగాహనలు పరివర్తనలకు మార్పులు తీసుకురాకపోగా మరింత భయానకపరిస్థితులకు ఆలవాలంగా మారుతున్నాయి.

దినదినాభివృద్ధితో పాటు అన్ని రంగాలలో ముందడుగువేస్తున్న పట్టణంలో గడిచిన కొంతకాలంగా మూఢనమ్మకాల మౌఢ్యపునీడలు వెలుగుచూస్తున్నాయి. ప్రత్యేకించిన రోజులలో కొన్ని ప్రాంతాలలో ప్రజలు సంచరించేందుకు కూడా ఇబ్బందులు పడుతున్న సంఘటనలకు నిదర్శనం ఇది..

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అన్నిరంగాల్లో జిల్లాలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంటున్న మధిర మండల కేంద్రంతో పాటు పరిసరగ్రామాలలో మద్యం, జూదంతో



పాటు మూఢనమ్మకాలకు ప్రతిరూపంగా భావించే ఒకరకమైన మౌఢ్యం 'చేతబడి' ఆనవాళ్లు వెలుగుచూస్తున్నాయి. ప్రతీ ఆదివారంతో పాటు గ్రహస్థితిని కారకాలుగా ఊహించుకునే అమావాస్య రోజులలో గుర్తుతెలియని వ్యక్తులు జనసంచారం లేని సమయాలలో ప్రత్యేకించి వైరానది పరివాహక ప్రాంతాల వెంట ఈక్రియలను చేస్తున్నట్లు సమాచారం. వింతవింత విధానాలతో పాటు భయకంపితులను చేసే విధంగా చేస్తున్న ఈపూజలు, క్షుద్రదేవతలకు ఉపయోగించే పసుపుకుంకుమలు, కొబ్బరికాయలు ఇతర పదార్థాలు నలుదారులు కలిసేచోట ప్రత్యక్షమవడం పరిపాటిగా మారింది. కొంతమంది వ్యక్తులు నగ్నంగా, మరికొందరు శరీరానికి కనీకనపడని విధంగా వస్త్రాలను చుట్టుకుని ఈతంతును చేపడుతున్నారని, ఆయా సమయాల్లో అటుగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు,కార్లలో ప్రయాణించే వారు భయానికి గురై పక్కనే కుప్పలలోకి వెళ్ళి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నట్లు పలువురు స్వీయ అనుభవాన్ని వెల్లడించడం ఈకార్యక్రమాలు ఎంతభయానకంగా చేస్తారో అనేది అర్థం చేసుకోవచ్చు.

సిసికెమారాలను ఏర్పాటుచేయాలి : కాగా మధిర శివారు వైరానది సమీపంలో రాయపట్నం బ్రిడ్జి ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్న ఈతంతు చర్యలు నిలువరించే చర్యల్లో బాగంగా ఈప్రాంతంలో విద్యుత్ దీపాలను, సిసికెమెరాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనముంటుందని అభిప్రాయాలు ప్రజలు వ్యక్తంచేస్తున్నారు. కాగా ఈప్రాంతంలో రహదారులు వెళ్ళే మార్గాలను సూచించే బోర్డులు లేకపోవడం, చీకటి ప్రాంతంగా ఉండడంతో తరచుగా వచ్చే వాహనదారులకంటే కొత్తగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

అవగాహనలు కల్పించాలి : భయం కొలిపే విధంగా కొనసాగుతున్న ఇటువంటి చర్యలపై గ్రామాలలో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని విద్యావంతులు, మేధావులు, సామాన్య ప్రజలు పోలీస్ అధికారులను కోరుతున్నారు. గతంలో ఇలాంటి సంఘటన నేపథ్యంలో కళాజాతా బృందాలతో గ్రామాలలో నిర్వహించిన ఆవగాహనతో కూడిన కళారూపాలు కొంత సత్ఫలితాలనిచ్చిన నేపథ్యంలో మరోమారు ఈమౌఢ్యంపై ప్రజలను జాగరూపులను చేసే బాధ్యతను చేపట్టాలని,అలాగే ఈకార్యక్రమాలను చేపడుతున్నట్లు గుర్తించినవారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## రెండు కార్లు ఢీకొనడంతో ఏడుగురికి తీవ్రంగా గాయాలు



*నేలకొండపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):*

తిరుమలాపురం గ్రామం వద్ద గల కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి పై ఆదివారం రెండు కార్లు వేగంగా వచ్చి ఎదురెదురుగా ఢీకొనడంతో 7గురు వ్యక్తులకు తీవ్రంగా గాయాలైనాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెల్సింది. తీవ్రంగా గాయపడిన వారందరిని 108 అంబులెన్స్ వాహనంలో వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

## ప్రభుత్వం షరతులు లేకుండా రైతు రుణాలను మాఫీ చేయాలి

**20న తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**



*కామేపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కామేపల్లి లో ఇంజం నాగభూషణం అధ్యక్షతన ఆదివారం జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ నెల 20వ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.కాల పరిమితి లేకుండా ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకులో తీసుకున్న రెండు లక్షల రుణాలను ప్రభుత్వం ప్రతి రైతుకు మాఫీ చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, ఏపూరి లతా దేవి, అంతోటి అచ్చయ్య,మల్లెంపాటి శ్రీనివాసరావు, భాగం రంగారావు,ఎన్‌వి రాకేష్,ఏ.రాజు,భూక్యా శ్రీను నాయక్,సిహెచ్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయ్ పాపన్న జయంతి వేడుక



*కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు18 - (ప్రభాతవార్త):*

అణచివేతలకు వ్యతిరేకంగా సర్వాయ్ పాపన్న చూపిన పోరాట స్ఫూర్తిని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ కొనియాడారు. ఆదివారం సర్వాయ్ పాపన్న 374 జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపన్న చిత్రపటానికి పూలదండను వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పాపన్న జీవితచరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కాటమయ్య రక్షా పథకంలో గౌడ వృత్తిపనివారికి రక్షణ కిట్స్ ను సమకూర్చుతామన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా తాటిమొక్కలను నాటించి, తాటిబెల్లం తయారీతో జీవనోపాధి పొందేలా తోడ్పాటును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి ఇందిరా, జిల్లా పరిపాలనాధికారి గన్యా, గౌడ సామాజిక వర్గ నాయకులు రాజుగౌడ్, గంగరాజు, గౌతం, అబ్కారిశాఖ టాస్క్‌ఫోర్సు ఎస్ రమేశ్, ఎస్ఐ వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఖాళీ సీట్ల భర్తీకి ఆహ్వానం



*దమ్మపేట, ఆగస్టు 18 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని మందలపల్లిలో గల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి దరకాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కన్నెగంటి వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర ప్రథమలో ఎంపిసి గ్రూప్ నందు నాలుగు ఖాళీల ఉన్నాయని అందులో ఎస్సీ 1, బిసి 2, మైనార్టీ 1 సీటు, బైపిసి గ్రూపు నందు 15 ఖాళీలు ఉన్నాయని అందులో ఎస్సీ 8, ఎస్టీ 2, బిసి 3, ఒసి 1, మైనార్టీ 1 సీటు, ఇంటర్‌మీడియట్ ఒకేషనల్ అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ గ్రూపు నందు నాలుగు ఖాళీల ఉన్నాయని అందులో ఎస్సీ 1, ఎస్టీ 1, ఒసి 1, మైనార్టీ 1 సీటు ఉందని అన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణత పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, నాలుగు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు తీసుకొని నేరుగా కళాశాలకు హాజరై అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు.

## పొలంలో మందులు పిచికారి చేస్తూ స్పృహ తప్పి పడిపోయిన కూలీలు

*తల్లాడ/కల్లూరు: ఆగస్టు 18, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారు గూడెం గ్రామంలో కూలీలు పంట



పొలంలో ఎరువులు చల్లుతుండగా స్పృహ తప్పి పడిపోవడంతో కల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స చేయిస్తున్నారు. నూతనకల్‌కు చెందిన 9 మంది కూలీలు అన్నారుగూడెంలోని ఓ రైతుకు చెందిన పంట పొలంలో డిపిపి 2020 గులికలు కలిపి పిచికారి చేస్తుండగా ఒకరి తరువాత ఒకరు స్పృహ తప్పి పడిపోవడంతో గ్రామస్థులు ముందుగా నూతనకల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, విషయం ఎమ్మెల్యే రాగమయికి తెలియడంతో ఆమె కల్లూరు ప్రభుత్వ వైద్యులకు ఫోన్ చేసి వారిపై ప్రత్యేక దృష్టి సారించి వైద్యం అందించాలని తెలపటంతో పల్లె డాక్టర్లు కూడా హాజరై వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

**- జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి**

**- ఖిలాషాపురం పాపన్నగౌడ్ కోటను సంరక్షించాలి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 18 (ప్రభాతవార్త*

బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాచౌక్ వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను పట్టణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం నా యకులు మాట్లాడుతూ పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. పాపన్న గౌడ్ ఖిలాషాపురం కోటను ఆ ధునీకరించి సంరక్షించాలని కోరారు. సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తండు సాంబారా గౌడ్, పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటి అధ్యక్షులు పండ్ల హుస్సేన్ గౌడ్, పట్టణ గీత కార్మిక పారిశ్రామిక సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్, యువజన సంఘం నాయకులు కుక్కడపు నర్సింహారావు గౌడ్, పులి గోవింద్ గౌడ్, డాక్టర్ అనంతు శేఖర్ గౌడ్, పుట్ట గోవిందు గౌడ్, పండ్ల నాగరాజు గౌడ్, అయిల లింగారావు గౌడ్, కొమ్మగాని రామ్‌చందర్‌గౌడ్, పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కార్యాలయంపై దాడి హేయమైన చర్య

## -బీఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా అధ్యక్షుడు శ్రీనివాసరావు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : శుక్రవారం రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు క్యాంపు కార్యాలయం, బీఆర్ఎస్ క్యాకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడి సిగ్గుమాలిన పని అని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల సోషల్ మీడియా అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, ప్రజల పక్షాన మాట్లాడితే దాడులు చేస్తారా ..రైతు రుణ మాఫీపై హరీష్‌రావు చేసిన సవాల్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వీకరించాలని అన్నారు. దాడులతో హరీష్‌రావును భయపెట్టాలనుకోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనే సమైక్యవాదుల కుట్రలకు తలొగ్గలేదని, ఇప్పుడు ఈ ఉడత ఊపులకు బెదిరే నాయకుడు కాదని, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకుడు హరీష్‌రావు అని, ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నెలబెట్టుకునే వరకు ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ, ప్రజల పక్షాన నిలబడి నిలదీస్తారని అన్నారు.



# అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ఎర్రబోరు గ్రామంలో సాయంత్రం మొరం పెంటయ్య, లక్ష్మీ దంపతులకు చెందిన పూరిల్లు గ్యాస్ లీకేజీ కారణంగా దగ్ధమైంది. గమనించిన స్థానికులు వెంటనే మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. ఈ సమాచారాన్ని అధికారులకు తెలియజేయగా సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు.

# పాము కాటుతో యువకుడు మృతి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పాము కాటుకు గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నడికుడి గ్రామానికి చెందిన మడకం కామరాజు (26) ఆదివారం ఉదయం నడికుడి గ్రామ చివర్లోనే ఉన్నటువంటి పోడు పొలం దగ్గర గడ్డి మందు పిచికారి చేస్తుండగా అదే సమయంలో పాము కాటు వేసింది. దీంతో సహచర కూలీలు గమనించి వెంటనే కామరాజును ఆసుపత్రికి తరలించే క్రమంలో పోడు పొలం దగ్గర రోడ్డు మార్గం లేకపోవడంతో 2 కిమీ వరకు భుజం మీద ఎత్తుకుని తీసుకువచ్చారు. అనంతరం గ్రామానికి వచ్చిన తరువాత ఆటో సహాయంతో ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించే క్రమంలో అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పాముకాటుకు గురై హస్పిటల్ తరలించే క్రమంలో అధిక సమయం పట్టడంతో మృతి చెంది ఉంటాడని సకాలంలో వైద్యం అంది ఉంటే యువకుడు బతికే వాడని నడికుడి గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని తోటి వారితో కలిసి కలివిడిగా ఉండే కామరాజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కలకత్తాలో మెడికోను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### గెజిటెడ్ ప్రధానాపాధ్యాయుల ఖాళీల్లో పదోన్నతులను వెంటనే చేపట్టాలి.

### కె.జి.బి.వి., యు.ఆర్., యస్. 317 మ్యుచవల్ ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్ విడుదల చేయాలి... టిపిటిఎఫ్ రాష్ట్ర జిల్లా కమిటీ డిమాండ్.

హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త : ఆదివారం టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ కలకత్తాలో మెడికోను అత్యాచారం చేసి దారుణంగా హత్యచేయాడాన్ని తీవ్రంగా రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమ, మంగళవారాల్లో నిరసన ప్రదర్శనలకు జిల్లా కమిటీ పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. జోన్ 1 మరియు 2లో ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టుల్లో వెంటనే పదోన్నతులు చేపట్టాలని. గెజిటెడ్ పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలతో పాటు ఉద్యోగ విరమణ వలన ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు ఇచ్చి యస్.జి.టి.లకు న్యాయం చేయాలని, కోర్టు కేసును సత్వర పరిష్కరించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వులు విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. అలాగే కె.జి.బి.వి. మరియు 317 మ్యూచవల్ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెగ్యులర్ జీతాలను, డిఏలను అనేక రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిపిటియఫ్ జిల్లా కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి పూజారి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షుడు జె.స్వామి, ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.







## కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ నూతన కమిటీ నియామకం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :: భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాల మేరకు ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నూతన కమిటీ నియామకం జరిగింది. జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహీమూద్‌ఖాన్ ఆధ్వర్యంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే అలీమ్, ఎం.డీ.బాబాజీ కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్కే ఉస్మాన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే ఖాసీంపాషా, ఉపాధ్యక్షుడుగా ఎం.డీ.సయ్యద్‌అలీ, సహాయ కార్యదర్శిగా ఎస్కే సైరుద్దీన్, ఆర్గనైజర్స్‌గా ఎస్కే సాల్మన్, ఎస్కే యాకూబ్‌పాషా, సభ్యులుగా హుస్సేన్, యాకూబ్‌పాషా, ఆసిఫ్, అమీర్, ముకీబ్‌లతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

## వైద్యవిద్యార్థి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : కలకత్తాలోని వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో బ్రిడ్జి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఆదివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ .. సమాజంలో రోజురోజుకు మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు ఉన్నా వాటిని అమలు పరిచే దానిలో పాలకులలో చిత్తశుద్ది కరువైందని అన్నారు. తక్షణమే ఈ ఘటనకు పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జీ.పద్మ, మల్లిక, ప్రభమణి, సీతామహాలక్ష్మి, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం నారాయణపేట గ్రామంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కే.రంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గెలవకముందు చెప్పిన మాటలు గెలిచాక అమలు చేయాలని, లేదంటే మా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు. ఆగష్టు 22వ తేదీన హైద్రాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరగనున్న ధర్నాను ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాయన్న, పీడీఎస్‌యూ డివిజన్ నాయకుడు మునిగెల శివప్రసాద్, కొమరం బాబు, వెంకట్, రాజు, కారం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**ధనుంజయ నాయుడు**

పెన్‌పహాడ్,18ఆగస్టు,ప్రభాతవార్త:



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి 2లక్షల రుణమాఫీ రైతులందరికీ రేషన్ కార్డు లేకున్నా అమలు చేయాల్సిందేనని సిపిఐ జిల్లా నాయకులు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ధరణి సమస్య అనేది భూసమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. భూరికార్డులు రెవెన్యూ తప్పిదాల వలన ఆధార్, రేషన్ కార్డులు గత ప్రభుత్వ ఇవ్వలేక రేషన్ కార్డుగాని, ఆధార్ కార్డుకానీ లింకు చేసుకోకపోవడం జరిగిందని అన్నారు. అందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెట్టకుండా అందరికీ 2 లక్షల రుణమాఫీ చేయాలని, అదేవిధంగా రుణాలు ఇప్పించేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. బ్యాంకు అధికారులు రుణమాఫీ విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బ్యాంకు అధికారులు పూర్తిగా రైతులకు సహకరించేలా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులందరికీ మొదటి విడతనుండి 3వ విడతవరకే రేషన్ కార్డు లేకున్నా, పరిస్థితుల కారణంగా రెన్యువల్ చేసుకోలేకపోయిన రైతులందరికీ రైతు రుణ మాఫీ చేసి ఆదుకోవాలని ,రైతు భరోసా కూడా సెప్టెంబర్ నెలలోనే ఇచ్చేలాచూడాలని, భూమిలేని రైతులకు గుర్తింపుకార్డులు ఇచ్చి రైతు భరోసా, బీమా వంటి పథకాలు వర్తింపజేయాలని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించేవిధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

పెన్‌పహాడ్,18ఆగస్టు,ప్రభాతవార్త:



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దేశగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సర్దార్ సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ అప్పటి మొగల్ పాలనలో అవహేళనలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పాపన్న సైన్యాన్ని ఏర్పాటు చేసి మొగల్ సైనికులపై దాడి చేశారని, అదేవిధంగా భువనగిరి కోటను జయించి గోల్కొండ కోటను పాలించారని అన్నారు. ఆయన పేరును జనగామ జిల్లాకు పెట్టాలని ,ట్యాంకుబండ్‌పై పాపన్న విగ్రహాన్ని పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులకోసం సేఫ్టీ మోకులు అందరికీ ఇచ్చి ప్రమాదాల నుంచి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశగాని నరసయ్య, అబ్బగాని భిక్షం, మామిడి శ్రీనివాస్, మామిడి కోటేశ్వర్‌రావు, కానుగు శేఖర్, గుణగంటి ఎల్లయ్య, వందుల వెంకటేశ్వర్లు, కాకునూరి దస్తగిరి, కాకునూరి మణికంఠ, వందుల తిరుపతయ్య, గుణగంటి లక్ష్మీనారాయణ, అబ్బగాని వెంకటేశ్వర్లు, కారింగుల నాగరాజు, అనంతుల యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## అందరివాడు సర్దార్ సర్వాయి పాపన్న

### ఘనంగా 374వ జయంతి వేడుకలు

నూతనకల్,18ఆగస్టు,ప్రభాతవార్త:



మండలంలోని వెంకెపల్లి గ్రామంలో ఆదివారం కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ సెంటర్‌లో సొసైటీ అధ్యక్షులు తోణుకూరి సైదులుగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్థన్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వాయి పాపన్న 18 ఆగస్టు1650లో జనగామ జిల్లా కిలాషాపూర్‌లో జన్మించారని అన్నారు. అప్పటి మొగల్ పాలనలో జరిగిన అవహేళనలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పాపన్న తన సైన్యంతో దాడి చేశారని, కిలాషాపూర్‌నుండి భువనగిరి కోటను జయించి, గోల్కొండ కోటను పాలించారని తెలిపారు. ఆయన చరిత్రలో నిలిచారని అన్నారు. సర్వాయి పాపన్న పేరును జనగామ జిల్లాకు పెట్టాలని, ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. గీత కార్మికులకోసం ప్రభుత్వం సేఫ్టీ మోకులు ఇచ్చి అందరినీ ప్రమాదాలనుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బతి వెంకన్న, తోణుకూరి చిన్న సైదులు, దేశగాని కరుణాకర్, బత్తుల శ్రీశైలం, బత్తుల యాదగిరి, తోణుకూరి పెద్ద శ్రీను, పబ్బతి సుమన్, చిలువేరి శివ, చిర్ర విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నూతనకల్,18ఆగస్టు,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన బోయిల్లా చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నూతనకల్ గ్రామానికి చెందిన క్రీడా, ఉద్యోగ ,విద్యావంతుల సంఘాలు ,బాల్య మిత్రులు ,వాలీబాల్ క్రీడాకారులు ,స్ఫూర్తి యువత ప్రతినిధులు ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 1.57 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హైమద్, హనుమంతరావు, వీరన్న, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవ్, వీరారెడ్డి, మేడిపల్లి శ్రీనివాస్, సుదాకర్, శ్రీనివాస్, ఫరీద్, ప్రసాద్, కిషన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు


ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్, రెవెన్యూ బీఎస్ లత పాల్గొని సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం మనందరికీ స్ఫూర్తి అని, ప్రతి ఒక్కరూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. నాటి మొఘలుల దురాగతాలను అడ్డుకునేందుకు గోల్కొండ కోటపై తన జెండాను ఎగురవేసి, 12 వేల మంది సైన్యాన్ని తయారుచేసిన యుద్ధవీరుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు, ఇంచార్జి డీబీసీడీఓ సయ్యద్ అక్బర్ పాషా, టీఎన్‌జీవోస్, టీజీవో నాయకులు దున్న శ్యామ్, డాక్టర్ పి.గోపి, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది పాల్గొని సర్వాయి పాపన్న చిత్ర పటానికి నివాళి అర్పించారు.

## సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు

ప్రభాతవార్త, సూర్యాపేట:



రుణమాఫీ సంబంధించి సమస్యలు పరిశీలించడానికి మార్గదర్శకాలు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలో ఉన్న అన్ని బ్యాంకులు, సొసైటీస్ సంబంధించి మండల పరిధిలో ఉన్నవి మండల అగ్రికల్చర్ ఆఫీసర్/ఏఈఓ ద్వారా పరిశీలిస్తారని తెలిపారు. ఏ రైతులయితే అభ్యంతరాలు ఇస్తున్నారో అగ్రికల్చర్ ఆఫీసర్/ఏఈఓ ఆ రైతు యొక్క రైతు సమాచార పత్రం సీఎల్‌డబ్ల్యూ పోర్టల్లో నుంచి రైతుకు అందజేస్తారు. మార్గదర్శకాల ప్రకారం రుణమాఫీకి సంబంధించిన సమస్యలను ప్రతిరోజు డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ హైదరాబాద్‌కు సమస్యలన్నీ పంపి పరిశీలించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



మోతె,18ఆగస్టు,ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాఘవపురం ,రావిపహాడ్ గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి బట్టిపల్లి నాగయ్య అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పాల్గొని మాట్లాడుతూ బహుజన వీరుడు, పోరాట స్ఫూర్తి నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన నాయకుడని, ఆయన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు సోమగాని మల్లయ్య, మండల నాయకులు సుమన్, పరశురాములు, ప్రకాశం, జానయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టులే

-అధికార బలంతో కాదు .. జనబలంతో

కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలుబెడదాం





లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త : కష్టజీవుల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎస్ఆర్ గార్డెన్‌లో సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని తొలుత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పేద ప్రజలు, కార్మికుల అండగా ఉంటూ సమస్యలపై ప్రశ్నిస్తూ పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిరుపేదలకు భూములు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకే ఉందని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్నో పార్టీలు వస్తూ ఉంటాయి .. పోతుంటాయి కానీ వందేళ్ళు అధికారం లేకున్నా నిలబడగలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక సీపీఐ అని, దాన్ని మరింత బలోపేతం చేస్తూ జనబలంతో కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెడదామని, కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే వారి తరుపున పోరాడుతారని ప్రజలు గుర్తించారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని ప్రతి మండలంలో ప్రాతినిధ్యం ఉండే విధంగా కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని నిత్యం ఏదో ఒక మూలన మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు రాజకీయ రిపోర్ట్, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా జిల్లా రాజకీయ రిపోర్ట్ ప్రవేశపెట్టారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు బి.అయోధ్య, కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పుల్లారెడ్డి, కే.సారయ్య, ఏపూరి బ్రహ్మం, మున్నా లక్ష్మీకుమారి, ఎస్డీ సలీం, నరాటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, రావులపల్లి రవికుమార్, కమటం వెంకటేశ్వరరావు, చంద్ర నరేంద్రకుమార్, రేసు ఎల్లయ్య, మండల, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు తదితరులు ఉన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## శ్రీ పోచమ్మ తల్లికి ఘనంగా శ్రావణమాస బోనాలు



కొత్తగూడెం ప్రభాతవార్త: భద్రాద్రికొత్తగూడెం జిల్లా శ్రీ పోచమ్మ తల్లికి శ్రావణమాస బోనాల సందర్భంగా కొత్తగూడెం రైతు బజార్ నుండి కొత్తగూడెం ఫారెస్ట్ సెంట్రల్ పార్క్ వద్ద గల శ్రీ పోచమ్మ తల్లి ఆలయం వరకు అమ్మవారిని రథంపై



ఊరేగిస్తూ శివసత్తుల, కోలాట నృత్యాలు, విచిత్ర వేషధారణలతో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ పోచమ్మ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతరం అమ్మవారికి ఘనంగా శ్రావణమాస బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ పోచమ్మ తల్లి బోనాల జాతరలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, కాసుల వెంకట్, రావి రాంబాబు, శ్రీరాములు, లక్ష్మణ్, అగర్వాల్, నిర్వహకులు రాజనర్సి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

నేరేడుచర్ల ఆగష్టు 18 ప్రభాతవార్త: నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు రెండవరోజు ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్ఠించనున్న శ్రీగణపతి శ్రీసుబ్రహ్మణ్యేశ్వర, నవగ్రహ, శ్రీమాలికాపురతమ, శ్రీఅయ్యప్పస్వామి కీర్తి ధ్వజ స్తంభాలకు వేద మ oత్రాల మధ్య భక్తులుజలాభిషేకం, ధాన్య, పుష్ప, ఫల అభిషేకాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేద పండితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, జొన్న పట్ల కిశోర్‌శర్మల ఆధ్వర్యంలో యాగశాలలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, గోపూజ, పంచాంగ వ్యాధివాసములు, పంచామృత అభిషేకాలు, జలాభిషేకం,ప్రభాత, బలిహరణ, సాయంత్రం మూల మ oత్ర సమేత అరుణ హోమము, మహా మంత్ర హోమాలు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. స్థానిక పరిసర ప్రాంత భక్తులతో ఆలయప్రాంగణం కిక్కిరిసి పోయింది.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి



కొత్తగూడెం ప్రభాతవార్త: ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్న పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అనుసరణీయమని పేర్కొన్నారు. మహనీయుల త్యాగ నిరతి నేటి తరాల వారు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేననే భావన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా పరిపాలన అధికారి గన్యా, బండి రాజుగౌడ్, అందెం గంగరాజు, కె.గౌతమ్, ఆబ్కారి శాఖ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ, జె.రమేష్, ఆబ్కారి శాఖ ఎస్ఐ, పాసిని వెంకన్న గౌడ్, బి.రవి గౌడ్, ఇజ్జగాని రవి గౌడ్, కొదుమూరి సత్యనారాయణ, బొర్రా జయమ్మ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త: బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమాన్ని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ హాజరయ్యి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు తడికమల్ల దిలీప్, తాటిపాముల హరికృష్ణ, వినయ్, సోను తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు



ఆళ్లపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త: మండలకేంద్రంలో మర్కోడు ఆళ్ళపల్లి గ్రామాలలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్374 వ జయంతి ఉత్సవాలు ఘణంగా నిర్వహించారు.ఆదివారం గౌడ సంఘం పెద్దమనుషులు తాళ్లపల్లి వెంకన్న యాసరపు బాబు శ్రీరాం సమ్మయ్య రేసుఎల్లయ్య మండల అధ్యక్షడు వెంకటేశ్వర్లు మర్కోడు బొడ్రాయి సెంటర్లో ఆళ్ళపల్లిలో భగత్‌సింగ్ సెంటర్లో మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్ళర్పించి జెండా ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ మహావీరుడు బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోదుడు సామాన్యకుటుంబంలో జన్మించి ఆధిపత్యకులాల అధికారాన్ని భానిసత్వాన్ని ధిక్కరించి దలిత బహుజనులను రాజ్యాధికారంవైపు నడిపించిన తొలి బహుజన రాజు పాపన్న.పాపన్న తెంగాణలో అనేక కోటలను నిర్మించి భూస్వాముల ఘడియలపై దాడుల చేసి ఆ సంపదను ప్రజలకు పంచేవాడని వారన్నారు. ఢీల్లి సుల్తానులను మొగలులను ఎదిరించగా చివరికి ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రాంమూర్తి పొదిల రాము,రణంమల్లిఖార్జున్ రమేష్ గణేష్ రేసు సురెందర్ లక్ష్మయ్య తాళ్లపల్లి రవి చామకూరి నరేష్ భూర్ల రాంబాబు భూర్ల రవి కోంపెల్లి సాంబయ్య గౌడకులస్తులు పాల్గొన్నారు.

## పట్టణ రజక సంఘం అధ్యక్షుడిగా అజిత్



కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త: ఆదివారం జరిగినటువంటి ఎలక్షన్‌లో కొత్తగూడెం పట్టణం రజక అధ్యక్షుడిగా సుంకర అజిత్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో రజకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. రజక నాయకులు ఇంద్రాల దుర్గయ్య, రాష్ట్ర నాయకులు నేరల రమేష్, రాష్ట్ర నాయకులు, స్థానిక నాయకులు రాచకొండ హరిబాబు, ఉప్పరపల్లి శేఖర్, దురిశెట్టి కుమార్, రాచర్ల సర్వేష్, పగిడాల శంకర్, మంచినీళ్ల శ్రీనివాస్, ఎర్రం కనకరావు, బండి పోసి మామిడి సమ్మయ్య, గద్దం సాయికుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న జయంతి వేడుకలు

మణుగూరు/ములకలపల్లి ఆగష్టు 18 ప్రభాతవార్త: బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారంకోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అతి కొద్ది మంది సైన్యంతో గోల్కొండ కోటను జయించి బహుజనులకు రాజ్యాధికారం రావాలని అనేక పోరాటాలు చేసిన మహనీయుడని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## స్కూల్ స్కావెంజర్ సమస్యలు పరిష్కరించండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు



వేంసూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త: వేంసూరు మండల పరిధిలోని స్కూల్స్‌లో పనిచేస్తున్నటువంటి స్కూల్స్ స్కావెంజర్స్ సమస్యలను పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, ఆ వేతనాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని,ఇన్సూరెన్స్, పిఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వేంసూరు మండల స్కూల్స్ స్కావెంజర్స్ సర్వ సభ్య సమావేశం పిఎంఆర్‌సి భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దండు మాట్లాడుతూ స్కూల్స్ స్కావెంజర్స్ గా ఎన్నో ఏళ్ల తరబడి అర కొర వేతనాలతో పని చేస్తున్నారని, పాఠశాలలోని మరుగుదొడ్ల శుభ్రం చేస్తూ అనేక పనులు కూడా చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వారి సమస్యలపై దృష్టి సారించి మంచి వేతనాలు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్కావెంజర్స్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా మేకల వెంకట రత్నం,మండల కన్వీనర్‌గా తిరుపతిరావు, కార్యదర్శిగా భీమార తులసీదేవి, వైస్ ప్రెసిడెంట్‌గా రావూరి ముత్తయ్య, జాయింట్ సెక్రటరీగా కాసిని కృష్ణవేణి, కోశాధికారిగా మొగలిపువ్వు వరలక్ష్మి, ముచ్చింతల నారాయణ, సంఘం గౌరవ అధ్యక్షులుగా షేక్. రంజాన్‌బి, ఇమ్మడిశెట్టి రామలక్ష్మీ, గౌరవ సలహాదారు క ర్రి రాజమ్మ, సునంద, చిట్టెమ్మ, శేషయ్య, వెంకట నర్సమ్మ, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు పిల్లి బుచ్చాలు, సత్యవతి, లోక వెంకటేశ్వరరావు, లోక సామ్రాజ్యం, సీపీఐ మండల కార్యదర్శి షేక్. లాల్ మహ్మద్, ఏఐవైఎఫ్ నాయకులు షేక్. హమీద్, బి. అ జయ్, రాధమ్మ, అబ్బులమ్మన, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం

### రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నికలు



హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 18 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నికలను ఆదివారం సూర్యాపేట జిల్లాలోని 4 నియోజక వర్గాలలో 4 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పద్మశాలీ భవనం నందు పద్మశాలీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుల రేసులో సిద్దిపేట, ప్రశాంత్‌నగర్, బూర మల్లేశం గుర్తు రాట్నం, హైదరాబాద్ మల్కాజ్‌గిరి శారదనగర్‌కు చెందిన వల్లకాటి రాజకుమార్ మగ్గంగుర్తులలో పోటీ పడ్డారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పద్మశాలీ కులంకు చెందిన వారు 25 వేల మందికిపైగా ఉండగా, అందులో ఓటర్లుగా 623 మంది మాత్ర మే నమోదు చేసుకోగా వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత ఐక్య వేదిక జాతీయ కో కన్వీనర్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తనఓటు హక్కును వినియోగించుకొని మాట్లాడుతూ పద్మశాలీ సంఘం ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్క రు ఓటు హక్కు ను వినియోగించుకోవాలని మొట్టమొదటిగా రాష్ట్ర ఎన్నికలు నియోజకవర్గంలో మన వద్దకే వచ్చి నిర్వహించడం జరుగుతుందని తమకు నచ్చిన నాయకుడిని ఎను న్కొని పద్మశాలీ సంఘం అభివృద్ధికి సహకరించాల ని కోరారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ




మధిరరూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: మధిరలోని సిద్దారెడ్డి బజార్‌లో రాకేష్ పౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవకురాలు తేళ్లూరి శశికళ కుమారుడు రాకేష్ జ్ఞాపకార్థం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరికి ఆదివారం నిత్యావసర సరుకులను జానపద కళాకారుడు లంకా కొండయ్య, రామభక్త సీతయ్య కళాపరిషత్ నిర్వాహకుడు బాబ్లా చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాబ్లా మాట్లాడుతూ అభాగ్యులకు నిత్యం అండగా ఉంటూ ఏదో ఒక సామాజిక సేవ కార్యక్రమం చేపడుతున్న రాకేష్ పౌండేషన్ నిర్వాహకురాలు శశికళను అభినందించారు. మధిర, దెందుకూరు గ్రామాలకు చెందిన ఇద్దరు అనారోగ్య బాధితుల కుటుంబాలకు నెలకు సరిపడా సరుకులను అందించటం అభినందనీయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ వలంటీర్లు పద్మజ, కొండూరు శ్రీకాంత్, దోర్నాల రాజేష్ పాల్గొన్నారు.

## ఆత్మన్యూనతతో యువకుని బలవన్మరణం

### -ప్రేమవిఫలమే కారణమని ప్రచారం



మధిర,ఆగస్టు18(ప్రభాతవార్త మధిర పట్టణానికి చెంది హైదరాబాద్‌లో ఉన్నత ఉద్యోగం చేస్తున్న యువకుడు మనోవేదనతో ఆత్మన్యూనతకు గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. ఇందుకు సంబంధించి కుటుంబసభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర పోలీస్‌సర్కిల్ పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన మధిరలో నివాసముంటున్న ఎల్ఐసి ఏజెంట్ బొగ్గులశ్రీనివాసరెడ్డి కుమారుడైన బొగ్గులమణిరాగ్‌రెడ్డి(29) హైదరాబాద్‌లోని ఓప్రయివేటు కంపెనీలో ఉన్నత ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బోరబండలో మిత్రులతో కలిసి నివాసముంటున్న మృతుడు ఆగస్టు12న రాత్రి పాయిజన్‌తీసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. విషయాన్ని గుర్తించిన సహచరులు హుటాహుటీన ఆసుపత్రికి తరలించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. చికిత్స పొందుతున్న మణిరాగ్‌ను వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో మధిరకు తీసుకువస్తున్న క్రమంలో మృతిచెందినట్లు మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఆదివారం కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు. కాగా మృతుడు ప్రేమించిన యువతి విషయమై జరిగిన విపత్కర సమస్యపై మనస్థాపానికి గురయ్యాడని, ఆత్మన్యూనతతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సహచరులు తల్లితండ్రులకు తెలిపినట్లు సమాచారం.

## రుణమాఫీ కానివారు దరకాస్తు చేసుకోండి

### -రైతులను కోరిన వ్యవసాయశాఖ

మధిర,ఆగస్టు18(ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమలుచేసిన రైతురుణమాఫీ పథకంలో లబ్ధిచేకూరని రైతులు నిర్దేశిత పత్రాలతో దరకాస్తుచేసుకోవాలని మధిర వ్యవసాయశాఖాధికారి శ్రీనివాస్‌కోరారు. దరకాస్తుతో పాటు కుటుంబ సభ్యుల అందరి ఆధార్‌కార్డులను, కొత్తగా ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసిన రేషన్‌కార్డు,పట్టాదారుపాస్‌బుక్, రుణఖాతాపుస్తకాన్ని, వీటితో పాటు 01. 12.23వరకు బ్యాంకు స్టేట్‌మెంట్ కాపీని జతపరిచి గ్రామాల పరిధిలోని విస్తరణాధికారులకు లేదా వ్యవసాయశాఖాకార్యాలయంలో దరకాస్తులను అందచేయాలని కోరారు.

## నేటి ప్రజావాణి రద్దు

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు18 - ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. సోమవారం రాఖీ పౌర్ణమిని సెలవురోజుగా పురస్కరించుకొని కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రజలు గమనించాలని ఒ ప్రకటనలో తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రైతుల రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



మధిరరూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: రైతు రుణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల్లో చెప్పిందొకటి, చివరికి అమలుచేసింది మరొకటని, మొత్తం రైతులకు 40శాతం మాత్రమే రుణమాఫీ అయిందని, రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రైతుసంఘం మండల అధ్యక్షుడు పాపినేని రాంనర్సయ్య విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో అంగడాల అమరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షరతులు లేకుండా భేషరత్‌గా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు నిబంధనలు విధించటం సరికాదన్నారు. రుణమాఫీపై ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే రైతులను సమీకరించి తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో దశలవారీగా కలెక్టరేట్, ఎమ్మెల్యే, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులను మోసగించే ఈ విధానానికి నిరసనగా మంగళవారం మధిర తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరుగుతుందని అధికసంఖ్యలో రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, నాయకులు బాదినేని వెంకటనర్సయ్య, మస్తాన్, బ్రహ్మం, కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మతల్లి జాతర



మధిరరూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని మాటూరు గ్రామంలో గణాచారి వీరంశెట్టి పూర్ణయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లమ్మతల్లి జాతరను గ్రామస్థులు



ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలను ఎత్తుకొని మేళతాళాలు, డప్పువాయిద్యాలు, నృత్యాల నడుమ ప్రదర్శనగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మేడిశెట్టి నాగేశ్వరరావు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, కన్నా శంకర్‌శెట్టి, నాయుడు కోటేశ్వరరావు, కొట్టే రాంబాబు, మేడిశెట్టి రామారావు, మేడిశెట్టి హరికృష్ణ పాల్గొన్నారు.

# అనతికాలంలోనే తనదైన మార్క్

**(మొదటి పేజీ తరువాయి..)**

కేవలం రెండున్నర నెలల్లోనే జిల్లాలో తన మార్క్ చాటుకొని అధికారులను ప్రజలకు జవాబుదారీగా తీర్చిదిద్దే పనిలో నిర్విఘ్నంగా నిత్య కృషీ వలుడిగా ముందుకు సాగుతున్నారు. అంతేకాదు ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా, చెడ్డపేరు రావాలన్నా అందుకు ప్రభుత్వ ఉద్యోగులే కీలకం కానున్నారు. ఎందుకంటే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ అధికారుల కనుసన్నల్లోనే ప్రజలకు అందించాల్సి ఉంటుంది. ఇంతటి కీలకమైన అధికారుల్లో సమన్వయం సాధించడమే కాకుండా ప్రజలకు జవాబుదారీగా ఉండేలా ఉద్యోగులను తయారు చేసిన కలెక్టర్ ముజామిల్ ఖాన్ తను నిత్యం పనిచేస్తూ పాలనను పరుగులు పెట్టిస్తున్నారు.

### పొలం గట్లపై నడక..
### అడవిలోనే సమావేశం..

జూన్ 16న ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ ముజామిల్ ఖాన్ తను వచ్చి రావడంతోనే దేశానికి అన్నంపెట్టే అన్నదాతల సమస్యలు తెలుసుకునేందుకు గాను తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామం మిట్టపల్లి గ్రామాల్లోని పొలాల వద్దకు వెళ్లారు. అనుకోని అతిథిలా కండ్ల ముందుకు కలెక్టర్ నడిచి రావడంతో ఖంగుతిన్న రైతులు ముజామిల్ ఖాన్‌తో పోలాల్లో తిరుగుతూ రైతుల సమస్యలు వివరించారు. ముఖ్యంగా ఏఏ పంటలు సాగుచేస్తున్నది రైతుల సమస్యలు, ఎరువులు ఎలా అందుతున్నదీ సాగు కష్టాలు అన్నీ పొలాల్లో తిరుగుతూ తెలుసుకున్నారు. అనంతరం అక్కడే పొలం పక్కన అడవిలో రైతులతో చిన్నపాటి సమావేశం నిర్వహించి అబ్బురపరిచారు. ఇది జరిగిన మరుసటి రోజునే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న బోజన ఏర్పాట్లు ఎలా ఉన్నదీ తెలుసుకునేందుకు గాను ఖమ్మంలోని ఇందిరానగర్ కాలనీ, రోటరీనగర్ ప్రాంతాల్లోని పలు ప్రభుత్వ స్కూళ్లను పరిశీలించారు. సరిగ్గా మధ్యాహ్న భోజనం వేళ వరకూ వారితోనే ఉండి విద్యార్థుల మధ్యలో కూర్చొని మధ్యాహ్న భోజనం చేసి విద్యాశాఖ అధికారులను నివ్వెరపరిచారు. అంతేకాదు ప్రభుత్వ శాఖలోని అందరూ జిల్లా అధికారులు ప్రతి రోజూ ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు పరిశీలించి తగిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో విద్యాశాఖలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న బోజన వర్కర్లు సమయపాలన పాటించడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. సరిగ్గా ఇది జరిగిన రెండు రోజులకు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రభుత్వ వైద్యులు ఏ వేళకు విధులకు హాజరవుతున్నారు..? ఎవరు ఎంతసేపు హాస్పిటల్‌లో సేవలు అందిస్తున్నారు..? రోగులకు అందిస్తున్న భోజనం ఎలా ఉంది..? వార్డుల్లో పరిశుభ్రత ఏమేరకు సక్రమంగా ఉందనే అనేక విషయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందుకోసం ప్రభుత్వ హస్పిటల్‌లో చాలా సమయం వెచ్చించారు. నిత్యం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఉంటే క్షమించనని హెచ్చరించారు. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో వైద్యుల పనివేళలు, సిబ్బంది పనివేళలను నిత్యం గమనిస్తూ వారు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఖమ్మం లైబ్రరీలో అకస్మాత్తుగా ప్రత్యక్షమై నిరుద్యోగులతో కలిసి కూర్చొని వారితో మాటా మంతి కలిపి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యేవారికి ప్రత్యేకంగా మెళకువలు నేర్పారు. ఇలా నిత్యం ఏదో ఒక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొంటు అధికారులను పరుగులు పెట్టిస్తూ ప్రజాపాలనను ప్రజలకు సక్రమంగా అందేలా కృషి చేస్తున్నారు.

### సీఎం సభ సక్సెస్

జిల్లాలో ముగ్గురు మంత్రులు (డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టివిక్రమార్క, సీనియర్ మంత్రిగా పేర్కొన్న తుమ్మల నాగేశ్వరరావు, మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి) ఉన్న ఈ జిల్లాలో కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఏమాత్రం గ్యాప్ లేకుండా ముగ్గురితోనే సమన్వయంగా వ్యవహరిస్తూ అందరి ఆలోచనలకు అనుగుణంగా పాలనను గాడిలో పెట్టగలిగారు. ఈ క్రమంలోనే దళిత బంధు పథకం రివ్యూలో భట్టి విక్రమార్కతోపాటు ప్రభుత్వ సూచనల మేరకు సమగ్రంగా రివ్యూ చెయ్యగలిగారు. ప్రధానంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రూ. 2 లక్షల రుణమాఫీ, సీతారామ ప్రాజెక్టు పంపుల ప్రారంభోత్సవానికి సిఎం సభ నిర్వహించారు. ఈ సభను ముగ్గురు మంత్రుల సహకారంతో సమన్వయంగా విజయవంతంగా నిర్వహించగలిగారు. దీంతో అతి తక్కువ కాలంలోనే అందరి అంచనాలకు మించి కలెకన్టర్ తనదైన మార్క్ చూపగలిగారన్న చర్చ జరుగుతోంది.

### అలసత్వం వహించినా,
### అక్రమాలకు పాల్పడినా సరెం'డర్' :

జిల్లా పరిపాలనలో తనదైన మార్క్‌తో అందరినీ ఏకం చేస్తూ శభాష్ అనిపించుకకుంటున్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉద్యోగులో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉన్నా. అక్రమాలకు పాల్పడినట్టు తన దృష్టికి వచ్చినా వేగంగా విచారణలు నిర్వహించడమే కాదు.. వారిని ఏకంగా ప్రభుత్వానికే సరెండర్ చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల కిందట గతంలో ఎన్నడూ లేని విధంగా డిపీఓ హరికిషన్, డీఎంహెచ్ డా॥ ఎం.మాలతీలను ఇద్దరు జిల్లా అధికారులను ఒకే రోజున ప్రభుత్వానికి సరెండర్ చేసి నిర్లక్ష్యంపై కొరఢా ఝుళిపించారు. భవిష్యత్తులో ఎవరు ఎలాంటి అక్రమాలకు పాల్పడినా ఇదే గతి పడుతుందని చెప్పకనే హెచ్చరికలు జారీ చేశారు. ఇలా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తాను పనిచేస్తూ ఉద్యోగులను పనిచేయిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో ముందు వరుసలో ఉన్నారు.

### రెవెన్యూ సమస్యలపై
### రాకెట్ వేగంతో స్పందన :

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇద్దరు రైతులు వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకోగా మరికొందరు ఆత్మహత్యా యత్నం చేసేశారు. దీంతో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ ఉద్యోగులు ప్రత్యేకంగా రైతులతో మమేకం కావాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు సీరియస్‌గా ఉంటాయని పరోక్షంగా హెచ్చరించారు. ఫలితంగా గ్రీవెన్స్ సమస్యలు మండల స్థాయిలోనే సాధ్యమైనంత మేరకు పరిష్కారం అయ్యేలా ప్రతి మండలంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ నిర్వహించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు. ఫలితంగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే బాధితుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ధరణీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ నిధుల పంపిణీలోనూ వ్యయవసాయ శాఖ సిబ్బందిని సమన్వయంతో పనిచేయించారు. కొన్ని రకాల రుణమాఫీ సమస్యలున్నా వాటికి సరైన తేదీలోగా ప్రతి సమస్యలను పరిష్కరిస్తామని భరోసా నిస్తున్నారు. ఏదిఏమైనా ప్రజలకు ప్రభుత్వ ప్రతినిధిగా సేవలు అందించేందుకు గాను సరైన జిల్లా అధికారి లభించాడని ప్రజలు అభినందిస్తున్నారు.

---

# పవిత్ర ప్రేమను చాటి చెప్పే రక్షాబంధన్

## రాఖీలకు భలే గిరాకీ

## కిటకిటలాడిన నగరంలోని స్వీట్ షాప్‌లు

## సందడిగా మారిన నగర వీధులు





**ఖమ్మంకల్చరల్ ఆగస్టు18 ప్రభాతవార్త:**

హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణమాసం పౌర్ణమి రోజు అనురాగ బంధాల ప్రతీక అయిన పండుగా రాఖీ పౌర్ణమి. ఈ పండుగను దేశమంతటా సోదరులు సోదరిమణుల మధ్య ప్రేమ,అప్యాయతకు గుర్తుగా జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో ఈ పండుగను రక్షాబంధన్ అని పిలుస్తారు. రక్షా అంటే రక్షణ, బంధన్ బంధం అని అర్ధం. సకల వేళల తమకు రక్షణగా నిలువాలని కోరుకుంటూ స్త్రీలు తమ సోదరుల ముంజేతికి రాఖీ కట్టి ఆశీస్సులు అందుకుంటారు. అదేవిధంగా సోదరుడు రాఖీ కట్టిన చెల్లిని ఏ సమస్యలు రాకుండా జీవింతాంతం రక్షగా ఉంటానని భావించే పండుగగా రాఖీ పౌర్ణమిని జరుపుకుంటారు. శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తి కోరిక మేరకు అతనితో పాటు పాతళంలో ఉండిపోతాడు. శ్రీ మహలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధన్ కట్టి తన భర్తని వైకుంతానికి తీసుకెళ్తుంది అందుకే రక్షాబంధానికి ప్రాధాన్యత ఏర్పాడింది. పురాణాల ప్రకారం అన్నా చెల్లెలైన ద్రౌపది శ్రీకృష్ణుడికి అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట.అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలుకు కట్టు కట్టింది. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతీగా దుశ్శాసనుడు దురాగతం నుండి కాపాడుతాడు. దీంతో అన్నా చెల్లెల బంధం గొప్పదని భావిస్తూ రాఖీ పౌర్ణమిని జరుపుకుంటారు.రాఖీ పండుగ వచ్చిందంటే ఇళ్లంతా సందడే సందడి చిన్న,పెద్ద అన్న తేడా లేకుండా అన్ని వయస్సుల వారు రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకుంటారు. అన్నదమ్ములపై ఉన్న అనురాగ ం, ప్రేమను చూపించడానికి.. చెల్లెకు అక్కలకు అది అపురూపమైన కానుక, సోదరభావానికి అది ప్రతీక..అదే రాఖీ. రక్షాకబంధన్ వేడుకలకు ఖమ్మం నగరం రెడి అయింది. ఆదివారం రాఖీ పౌర్ణమి నేపథ్యంలో శనివారం నుంచి నగరంలోని రాఖీ అమ్మకాల దుకాణాలు,స్వీట్ల దుకాణాలు సందడిగా కనిపించాయి. ఇప్పటికే చెల్లెళ్లు,అక్కలు వారి సోదరులకు రాఖీ కట్టేందుకు, వారితో రాఖీ కట్టించుకునేందుకు సోదరులు వివిధ ప్రాంతాల నుండి నగరానికి చేరుకుంటున్నారు. నగరంలోని వీధులన్ని కళకళలాడుతున్నాయి. నగరంలోని బస్టాండ్, కస్బాబజార్, ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్, రోటరీనగర్, ఇల్లెందు క్రాస్ రోడ్డు, బస్‌డిపో రోడ్డు, కాల్వొడ్డు, గాంధీచౌక్, రావిచెట్టు బజార్, గట్టయ్య సెంటర్, వరంగల్ క్రాస్‌రోడ్డు తదితర ప్రాంతంలో రాఖీ అమ్మకాలు జోరు ఉపందుకుంది. రాఖీల కోసం మహిళలు బారులుతీరి కొనుగోలు చేస్తున్నారు.రాఖీలతో పాటుగా స్వీట్లను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేసేందుకు మహిళలు ఉపక్రమించడంతో నగరంలోని స్వీటు హోంలు కిటకిటలాడుతున్నాయి. స్వీట్ బాక్స్‌లను తీసుకొని సోదర ఇళ్ళకు వెళ్తున్నారు. 2రోజుల నుంచే రాఖీల అమ్మకం జోరందుకుంది.రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మార్కెటులో రకరకాల రాఖీలు దర్శనమిస్తున్నాయి. గతంలో కంటే భిన్నంగా ఈ సారి సృజనాత్మకతతో కూడిన రాఖీలు మార్కెటులోకి వచ్చాయి. సాధారణ రాఖీలు రూ.5 నుండి 60 రూపాయల వరకు లభింస్తుండగా ముత్యాలు రాళ్ళు పొదిగిన రాఖీలు మాత్రం 100 నుంచి 1000 రూపాయలు పలుకుతున్నాయి. సంస్కృతికి సాంప్రదాయాలకు నిలిచే రాఖీ పౌర్ణమి ఆదివారం ఘనంగా జరుపుకొనున్నారు. గత ఏడాదితో పోలిస్తే రాఖీల ధరలు 20 నుంచి 40శాతం పెరిగాయి. అన్ని రకాల వారిని ఆకట్టుకునేలా తయారీదారులు రాఖీల డిజైన్‌లో మార్పులు తీసుకోచ్చారు. దారాలు దూది,మెరుపు వెండితో చేసినవి మార్కెటులో ఎక్కువగా కనిపిస్తున్నాయి. మాములు దారాలతో తయారు చేసిన రాఖీలు తక్కువ ధరలకు లభిస్తుండగా, వీటికి తోడు వెండి,బంగారం పూత తక్కువ నాణ్యత కల్గిన వజ్రాలు పెరిగిన రాఖీలకు భారీ ధరలు పలుకుతున్నాయి. గిరాకీ కూడా అదే స్థాయిలో ఉంది. మాములు రాఖీలు రూ.10నుంచి రూ.50 లకు లభిస్తున్నాయి. పిల్లలు ఇష్టపడే విధంగా తయారు చేసిన టామ్ అండ్ జెర్రీ, డోర్మాన్,చోటాభీమ్,మిక్కిమౌస్,యాంగ్రిబర్డ్స్‌తో కూడిన రాఖీలు బాగా అమ్ముడవుతున్నాయని విక్రయదారులు చెబుతున్నారు. వీటి ధర రూ.30 నుంచి 500,బ్రాస్‌లైట్ రాఖీలు రూ.20నుంచి 200 వరకు విక్రయిస్తున్నారు. సోదరికి రాఖీ కట్టగానే సోదరుడు ఏదో రూపంలో గిఫ్ట్ ఇవ్వడం అనవాయితీ.గతంలో సోదరికి డబ్బులు ఇచ్చేవారు. ఇప్పుడు నగర యువత గిఫ్ట్‌ల వైపు ఆసక్తి చూపెట్టడంతో పలు గిఫ్ట్ షాపులు బిజిగా మారాయి. వీటికి తోడు స్విట్ దుకాణాలకు మంచి గిరాకీ లభించింది. దీంతో రేట్లు కూడా కొండెక్కాయి. మేడ్‌ఇన్‌చైనా రాఖీలకు గిరాకీ తగ్గింది. దేశవాళి రాఖీలపై మోజు చూపిస్తున్నారు.

# సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

## జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి





**ఖమ్మం, ఆగస్టు 18, ప్రభాతవార్త :**
ఢిల్లీని పరిపాలించిన మొఘులులను ఎదిరించడమే కాకుండా, గోల్కొండ కోటపై తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న అని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని జిల్లా రెవెన్యూ అధికారిణి లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సర్వాయి పాపన్న వీరగాథలను జానపద పాటలు, బుర్ర కథల రూపంలో తెలంగాణ ప్రజలు పాడుకొని చైతన్యం పొందారన్నారు. నేటి తరానికి సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శమని, వారిని స్మరించుకుంటు, వారి ఆశయాలను కొనసాగించాలని జిల్లా రెవిన్యూ అధికారిణి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్, దూసరి శ్రీరాములు గౌడ్, కుమిలి శ్రీనివాసరావు, గాలి ఆంజనేయులు, ఆర్జేసి కృష్ణ, కూరాకుల నాగభూషణం, మామిడి వెంకటేశ్వర్లు, మూడు ముంతల సంగంరాజు, అమరగాని వెంకన్న గౌడ్, బిచ్చాల తిరుమలరావు గౌడ్, బోడపట్ల సుదర్శన్ గౌడ్, గాలి అంజయ్య, మార్కం లింగయ్య గౌడ్, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, లింగాల రవికుమార్, గోపగాని శంకర్ రావు, గద్దె వెంకట్రామయ్య, పి. విజయ్ కుమార్, పల్లెపు సోమరాజు, బట్టిపల్లి వెంకటేష్ గౌడ్, పిండిప్రోలు రామ్మూర్తి, బండి నాగేశ్వరరావు, డా॥ సురేందర్ గౌడ్, మందా రామారావు, వి. నిరోషా, ఎస్కె. సకీనా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
## కొవ్వొత్తుల ర్యాలీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
కలకత్తాలో వైద్యురాలు మౌమితపై జరిగిన దారుణ హత్యకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా ఆధ్వర్యంలో లక్ష్మీనగరం సెంటర్ నందు మౌమిత చిత్రపటానికి ఘననివాళులు అర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవా మాట్లాడుతూ .. అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్యురాలు మౌమిత కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోఆవలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై ఆఘయిత్యాలు జరుగుతున్నాయని, మహిళలపై దాడుల శిక్షించుటకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంక అబ్బులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరపు అప్పలరెడ్డి, డివిజన్ సేవాదళ్ అధ్యక్షుడు పిలక వెంకటరమణారెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, డింగి సందీప్‌రెడ్డి, చింతపల్లి శ్రీను, కటుకూరి మౌలి, పులి రాజు, కొండ తదితరులు పాల్గొన్నారు.

# సల్లంగ చూడమ్మ ముత్యాలమ్మ తల్లీ





## నగరంలో బోనాల సంబరాలు కిటకిటలాడిన ముత్యాలమ్మ దేవాలయాలు

**ఖమ్మంకల్చరల్ ఆగస్టు18ప్రభాతవార్త:**
శ్రావణమాసం ఆదివారం కావడంతో నగరంలోని పలు వాడల్లో బోనాల పండుగ వైభవంగా జరిగింది. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసంలో అమ్మ వారికి బోనాలు సమర్పించడం అనావాయితీ. నగరం లోని పలు దేవాలయాలల్లో బోనాల సందడి నెలకొంది. పోతురాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, గొర్రెపోతులు. కోళ్ళు, డప్పు మోతలతో మహిళలు బోనమెత్తుకోని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజించి ,నైవైథ్యాన్ని సమర్పించారు. మహిళలు భక్తిప్ర పత్తులతో బోనాలు సమర్పిం చారు. రాపర్తి నగర్, చర్చికాంపౌండ్ ముత్యాల మ్మ గుడి ,ఎన్ఎస్పీ రోడ్, నయబజార్, బురాన్‌పురం, శ్రీనివాసనగర్, రోటరీనగర్, ఇందిరానగర్, వరంగల్ క్రాస్‌రోడ్డు, జలగంనగర్, నాయుడి పేట, టిఎస్‌జీఓస్ కాలనీ ,తదితర వీథుల్లో బోనాల పండుగను కన్నుల పండువగా జరుపుకున్నారు. కట్టామైసమ్మ దేవాలయంలో శివ సత్తులు అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ముత్యాలమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.వర్షాలు బాగా కురియాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,అందరూ సకల సౌభాగ్యాలతో ఉండాలని భక్తులు అమ్మ వారిని వేడుకున్నారు.

# పీవైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**చర్ల, ప్రభాతవార్త :**
ఈ నెల 22,23 తేదీలలో మహబూబాబాద్ జిల్లా గార్లలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పీవైఎల్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ పిలుపునిచ్చారు. దేశంలో యువత మొత్తం సామ్రాజ్యవాదం మత్తులో పడిపోయి మద్యంకు బానిసలై మత్తు పదార్థాలకు లోనై తమ జీవితాలను చిద్రం చేసుకుంటున్నారని, ఉపాధి ఉద్యోగాల కోసం నిలదీయాల్సిన యువత నేడు మత్తుల ఊబిలో కొట్టుకుపోతుందని ఆయన అన్నారు. ఉన్నత చదువులు చదివిన వారికి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడానికి ఎందుకు విఫలమవుతుందని ప్రశ్నించారు. ఈ దేశం మార్పు చేయాలని, రాజకీయాల్లోకి యువత రావాలని, విద్యార్థి యువకులు ఎప్పుడైతే రాజకీయాల్లోకి వస్తారో అప్పుడే ఈ దేశ నవ సమాజంలోకి నెట్టపడుతుందని అన్నారు. అందుకే విద్యార్థి యువకులకు రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు వారి హక్కులను తెలియజేయడం కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని దీనిలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ శిక్షణ తరగతులకు ప్రారంభోపాన్యాసం సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ ఆవునూరి మధు చేయగా ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారు ఐలయ్య, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఇందూరు సాగర్, కోల లక్ష్మీనారాయణ పాల్గొంటారని అన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# 57వ డివిజన్లో ఘనంగా వడ్డెర కాలనీ ముత్యాలమ్మ బోనాల పండగ

**కార్పొరేషన్ ఆగష్టు 18, ప్రభాతవార్త**
57వ డివిజన్ వడ్డెర కాలనీలో గత వంద సంవత్సరాల చరిత్ర కలిగి సత్యం కలిగిన తల్లి వడ్డెర కాలనీ ముత్యాలమ్మ పురాతన గుడి స్థానంలో గత సంవత్సరం నూతన గుడి నిర్మించటం జరిగింది ఈ ఏడు శ్రావణమాసం రెండో ఆదివారం సందర్భంగా మొదటి సంవత్సరం బోనాల జాతర ఘనంగా జరిగాయి. వందలాది మంది భక్తులు ఉదయం నుండే గుడికి వచ్చి ఉదయం 8 గం॥టలకు అమ్మవారికి అభిషేకం చేయటం జరిగింది. తర్వాత 11.30 గంటల రెండు బోనాలు పెద్ద ఎత్తున ఆ ప్రాంత ఆడబిడ్డలు వారి ఇండ్లల్లో బోనాలు వండుకొని అంబరానంటే సంబరాలతో డప్పు వాయిద్యాలతో ఊరేంగిపుగా బోనమెత్తుకొని ఆ సత్యంగల్ల ముత్యాలమ్మతల్లికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గుడి వ్యవస్థాపకులు ఖమ్మం నగర బి.ఆర్.యస్. అధ్యక్షులు 53వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ పగడాల నాగరాజు శ్రీవిద్యగార్లు హాజరై బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేసారు ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు ఆలకుంట శ్రీను, సంపంగి రాములు, ఆలకుంట రవి, సంపంగి లక్ష్మయ్య, నారాయణ, ఆలకకుంట ఎల్లయ్య, దండుగుల కోటేశ్వరరావు, సంపంగి మంగయ్య, దండుగుల రమేష్, ఆలకుంట నాగేశ్వరరావు, వల్లెపు బాలకృష్ణ, సంపంగి మల్లయ్య, వల్లెపు వెంకన్న, సంపంగి రాజా, దేవిశెట్టి ప్రభాకర్, ఆలకుంట నర్సింహారావు, దుంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

**చర్ల, ప్రభాతవార్త :**
మీ కోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమంలో 142వ వారంకు చేరింది. కాగా ఈ ఆదివారం బొజ్జ రామలక్ష్మణ్ మాస్టర్ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యుల సహకారంతో చర్లలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200ల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. గత 10 వారాలుగా ఈ అన్నదాన కార్యక్రమంలో బళ్ళారి రవి అరటిపండ్లను ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు బొజ్జ రాధిక, చింతూరి రజనీకాంత్, మర్ల ప్రసాద్, ముమ్మనేని అరవింద్, దొడ్డి సూరిబాబు, రమణారావు, దొడ్డ ప్రభుదాస్, కొంగూరు రమణారావు, పరిశుద్ధం, భద్రం, తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో రాఖీ పౌర్ణమి సంబురాలు

అశ్వాపురం,ఆగస్టు18,ప్రభాతవార్త.

మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం రాఖీ పౌర్ణమి సంబురాలు ఘనంగా నిర్వహించారు.నీకు నేను రక్ష-నాకు నీవు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తి పెంపొందేలా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ మాట్లాడుతూ రాఖీ పండుగ విశిష్టతను తెలియజేస్తూ ప్రజలందరిలో సోదర సోదరి భావాన్ని పెంపొందించాలని,రక్షా అంటే రక్షించడం బంధన్ అంటే సూత్రం అని,ప్రతి ఒక్క సోదరీమణి తమ సోదరులకు రక్షాబంధన్ కడతారని తెలిపారు.సోదరులు ప్రతిపనిలో విజయం సాధించాలని,జీవితంఓ ఉన్నత స్థానానికి ఎదగాలని,వారి క్షేమాన్ని కోరుతూ నుదుట తిలకం దిద్ది,తీపి పదార్ధం తినిపించి హారతినిస్తారని,సోదరులు కూడా సోదరికి ఎల్లప్పుడు



రక్షణగా వుంటామని హామీ ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి

అశ్వాపురం,ఆగస్టు18,ప్రభాతవార్త.



సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గౌడసంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పాపన్న జన్మదిన వేడుకలు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం శుభప ˘రిణావ ఎమన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బండి రాజుగౌడ్ అశ్వాపురం మండల గౌడసంఘం అధ్యక్షుడు అండెం గంగరాజు గౌడ్ ఇతర మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బాలవెలుగులో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :




మణుగూరు మండలంలోని సంతోష్‌నగర్ నందుగల బాలవెలుగు పాఠశాలలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో పిల్లల వైద్యులు డాక్టర్ బుడగం రామకృష్ణ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ ఎన్.సత్యప్రకాష్, సభ్యులు కముజు చంద్రమోహన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, బాలవెలుగు నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ రూ.6లక్షల ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :



మణుగూరు మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఉపాధ్యాయుడు నిట్టా రాంబాబు కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో రూ.6లక్షల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి చావా రాంబాబుల చేతులమీదుగా మృతుని కుటుంబసభ్యులకు నగదుచెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూటీఎఫ్ సామాజిక బాధ్యతతో మృతుని కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని, టీచర్ల హక్కుల కోసం పోరాడుతూనే వారి సంక్షేమానికి కృషిచేయడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా అధ్యక్షులు కిషోర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ, జిల్లా కార్యదర్శి రాము, తవురియా, విజయ్, మీరాహుస్సేన్, సీతారామయ్య, మురళీమోహన్, సూర్యనారాయణ, భాస్కర్, కిరణ్, శ్రీనివాస్, విజయలక్ష్మీ, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పొందని రైతులు మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలి

అశ్వాపురం,ఆగస్టు18,ప్రభాతవార్త.

ప్రభుత్వం మూడు దఫాలుగా విడుదలచేసిన రుణమాఫీలో రుణమాఫీ పొందని రైతులు సోమవారం మండలకేంద్రంలోని రైతువేదికలో తనను సంప్రదించాలని మండల వ్యవసాయాధికారి సాయి శంతన్‌కుమార్ తెలిపారు.రుణమాఫీ పొందని రైతులు ఫిర్యాదుపత్రంతో పాటు ఆధార్‌కార్డు పట్టాదారు పాస్‌పుస్తకం రుణఖాతా వివరాలు తెలియజేసే పత్రాలు అందజేయాలని తెలిపారు.

## యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

### - మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన దుర్గాప్రసాద్‌ను ఆస్పత్రిలో పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అండర్‌బ్రిడ్జీ వద్ద కార్మికుల రద్దీ ఎక్కువగా ఉందని రెండువైపులా సెక్యూరిటీ సిబ్బందిని పెట్టాలని ఎన్నిమార్లు ఏరియా అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. అక్కడే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి పర్మినెంటుగా మూడు షిఫ్టులలో అండర్‌బ్రిడ్జీ వద్ద సెక్యూరిటీ గార్డులను పెట్టాలని ఆయన కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :

పట్టణంలో ఆదివారం మణుగూరు మండల గౌడసంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 374వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సర్వాయి పాపన్నగౌడ్ పోరాటపటిమను, స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు ముత్యంబాబు, తాళ్లపల్లి యాదగిరి, దొంతగాని కరుణాకర్, బుర్రా వెంకటేశ్వర్లు, చనగోని రమేష్, కందిమల్ల నాగేశ్వరరావు, చిర్రా రవి, బుర్రా సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యంతో నీటి కష్టాలు

### - మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సివిల్ డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యంతో నీటి కష్టాలు వస్తున్నాయని, పండుగపూట మంచినీటి కోసం సింగరేణి ఉద్యోగులు, కుటుం బాల సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని ఏరియా ఏఐ టీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం పీవీకాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి పండుగకు పీవీకాలనీవాసులు మంచినీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ప్రధాన పైప్‌లైను పగిలిపోవడమో, పైప్‌లైన్ మారుప్రవంటి నిర్మాణాలతో నీటిసరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఎన్నోమార్లు యాజమాన్యం దృష్టికి, సివిల్ డిపార్ట్‌మెంటు అధికారుల దృష్టికి పైప్‌లైన్ల లీకేజీ విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. పండుగలప్పుడే పైప్‌లైన్ లీకేజీలు అంటూ మరమ్మత్తులు చేస్తున్నారని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ముందస్తుగానే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. కొంతమంది కృత్రిమంగా బ్రేక్‌డౌన్లు సృష్టిస్తున్నట్లు కూడా అనుమానాలు ఉన్నాయని ఏరియా జీఎం ప్రత్యేక దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అన్నాచెల్లెళ్ల అపురూప పర్వం రాఖీ

**-రాఖీ పూర్ణిమతో వెల్లివిరియనున్న అనుబంధం**

**-రాఖీ పర్వదినానికి సంసిద్ధమైన ఆడపడుచులు**

**-కలకలలాడుతున్న రాఖీ మిఠాయి దుఖాణాలు**

ఇల్లెందు , ప్రభాతవార్త:

అన్నా చెల్లల అపురూప పర్వదినం రాఖీ..అనదిగా సోదరుడికి ప్రేమతో రక్షణగా ఉండాలంటూ సోదరి కట్టే ఈ రక్షాబంధన్ ఎంతో మహిమగలదని పురాణాలు సైతం పేర్కొంటున్నాయి. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున వచ్చే ఈ రాఖీ పర్వదినాన్ని సోదరీమణులు ఎంతో నిష్టతో భక్తి శ్రద్ధలతో ఉదయాన్నే మంగళస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం తమ సోదరుల కుడిచేయి మణికట్టుకు ఈ రక్షా బంధనాన్ని కడుతూ వస్తున్నారు. వావహం చేసుకున్న సోదరీమణులు ప్రతి ఏటా ఈ రాఖీ పర్వదినం రోజున ఎక్కడున్నా తనతోబుట్టవుకు రాఖీ కట్టేందుకు ఎంతో ఉత్సాహంతో పుట్టిట్టింకి చేరుకుంటారు. తమ సోదరులు సుఖంగా సంతోషంగా ఉండటంతో పాటుగా తమకు రక్షణగా ఉండాలని భావించి కట్టే ఈ రాఖీ పౌర్ణమి రోజున సోదరులు సైతం సోదరీమణులు కట్టే ఈ రాఖీలను ఎంతో పవిత్రంగా భావించి అన్యమతాలకు చెందిన వారు ఈరాఖీని ఎంతో ఘనంగా నిర్వహించుకుంటూ వస్తున్నారు. ఈ రాఖీ పర్వదినానికి సంబందించి ఎన్నో కథలు ఉన్నప్పటికీ అనాది నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం ఈ రాఖీ పర్వదినం అనేది సోదరీ సోదరీమణులలో ఆనందాన్ని నింపుతూ వస్తుందనే చెప్పొచ్చు. రాఖీ పండుగను రాఖ్రీగా సైతం అనేక ప్రాంతాలలో పిలుచుకుంటారని తెలుసు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే రాఖీ పర్వదినంను పల్లె గ్రామాల్లో సైతం పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలను సైతం నిర్వహిస్తూ వస్తుంటారు.

ట్రెండ్ మారుతున్నా ఆచారంలో మార్పురావట్లేదు..

అనాదిగా రాఖీ పర్వదినం అనేది అన్నా చెల్లెల్ల అపురూప కలయికలతో సోదరుడికి కట్టే రక్షా బంధన్‌లో మాత్రం మార్పు రావడం లేదు. అన్య మతాలకు చెందిన వారితో పాటుగా విదేశాల్లో సైతం అనేక మార్పులు చోటుచేసుకుంటన్నా రాఖీ పండగ తీరులో మార్పురావడం లేదు. పండగల్లో వాటి ఆచరణలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నప్పటికీ అన్నా చెల్లెల రాఖీ పర్వదినం మాత్రం పురాతణం నుంచి నేటి వరకు కట్టే ధారాల్లో మార్పు వస్తుంది తప్ప అప్యాయతలు, అనురాగాల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదనే చెప్పొచ్చు. రాఖీ పండగ రోజు ఎంత బిజీగా ఉన్నప్పటికీ రావడానికి ఇబ్బందులు తలెత్తుతున్నప్పటి సోదరీ సోదరిమనుల బంధాన్ని మరింత బలం చేకూర్చేలా ఈ రాఖీని ఎంతో ఘనంగా నిర్వహించుకుంటూ వస్తున్నారు. తమ తోబుట్టువు కట్టే రాఖీలను వివిధ రూపాలలో తయారైన లేటెస్ట్ రాఖీలతో పాటుగా అనాధిగా కట్టే ధారం పసుపులతో కూడిన రక్షా బంధనాన్ని కట్టి ఆశీర్వాదం తీసుకుంటుండం ఆనందకర విషయం. రక్త సంభదంతో పాటు చుట్టుపక్కల నివసించే వారితో ఉండే సత్సంభందాలతో అన్న, తమ్ముడిగా భావించి ఈ వేడుకలను ఎంతో సత్సంబందాలు నెలకొంటున్నాయి. రాఖీ కట్టిన అనంతరం సోదరులు తమ సోదరీ మణులకు వస్త్రాలు, లేదా వస్తువులను బహుమతులుగా అందించడం సైతం కొనసాగుతూనే వస్తుంది. ఏది ఏమైనా ఈ సంవత్సరం సైతం సోమవారం రాఖీ పండుగ అందరి జీవితాల్లో మరింత ఆనందాన్ని నింపాలని దేశంలో రాఖీ పండగ సోదరీ సోదరిమణుల్లో మరింత ప్రేమ అనురాగాలతో వెల్లివిరియాలని 'ప్రభాతవార్త' కోరుకుంటూ అందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలను తెలియజేస్తుంది.


-రాఖీ పండుగతో సందడిగా పట్టణాలు..

రాఖీ పండుత నేపథ్యంలో పట్టణంలోని రాఖీ దుఖానాలు సందడిగా మారాయి. రాఖీలు కొనుగోలు చేసుందుకు మహిళలు దుఖాణాల వద్ద సందడి చేస్తున్నారు. రాఖీలలో వివిధ రకాలు రావడంతో చిన్నారుల నుంచి పెద్దవారు మొదలుకొని తమ సోదరులకు కట్టే రాఖీలు ప్రత్యేకంగా ఉండాలని కొనుగోలు చేస్తున్నారు. ఇక రాఖీ కట్టడంతో పాటు సోదరుడి నోటిని తీపిచేయాలనే ఉద్దేశ్యంతో మిఠాయిలను కొనుగోలు చేస్తూ సరదాగా గడుపుతున్నారు. దీంతో దుఖాణాల వ్యాపారులు వ్యాపారం బాగా జరుగుతుండటంతో సంబురాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం ఫేస్‌బుక్, వాట్సాప్‌లతో కూడిన ప్రత్యేక రాఖీలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## హరిహర క్షేత్రం పాలక కమిటీ ప్రమాణ స్వీకారం



ఇల్లెందు, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోగల ప్రఖ్యాత హరిహర క్షేత్రం ఆలయ కమిటీ నూతన పాలక కమిటీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ ప్రమాణ స్వీకారానికి ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ఏర్పాటు చేసిన పాలక కమిటీ నూతన కమిటీ అధ్యక్షుడిగా పట్టణంలోని కాకతీయ నగర్‌కు చెందిన గందె సదానందం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కందే రమేశ్, పల్లెర్ల చంద్రశేఖర్, శివరాత్రి ఎల్లయ్య, బొందిలి విజయ, కోటపల్లి పద్మావతి, చిత్తారి నాగేందర్‌లు డైరెక్లర్లుగా నియమితులయ్యారు. కొత్తకమిటీ సభ్యులను ఆలయ ఈవో నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ నూతన పాలక వర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అయ్యప్ప భక్తులకు ఎంతో ప్రాధాన్యతగల ఆలయంలో అనేక దేవతలు కొలువుదీరిన నేపథ్యంలో ఆలయ భక్తులకు అందుబాటులో ఉండి సేవలను అందించాలని ఆకాక్షించారు. ఆలయాభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ప్రభుత్వం సైతం చేయూతను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ఠను మరింతగా పెంచడంతో పాటుగా అభివృద్ధికి కృషి చేస్తామని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను, మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, సిఐ బత్తు సత్యనారాయణ, వైస్ ఛైర్మెన్ జానీ పాష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గురుస్వాములు, కొండా శ్రీనుస్వామి, కోటి, ఎటూజడ్ శ్రీను, పలువురు అయ్యప్ప భక్తులు హాజరై నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు.

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోణాలు



ఇల్లెందుగ్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలో శ్రావణ మాసం రెండవ ఆదివారం రోజులు పోచమ్మ దేవత బోనాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆయా ప్రాంతాలలోని పోచమ్మ ఆలయానికి నైవేద్యంను బోనాల రూపంలో వెళ్లి సమర్పించారు. ఇల్లెందు పట్టణం, గ్రామాణ ప్రాంతాలలో పోచమ్మ బోనాల వేడుకలను భక్తులు డప్పు వాయిద్యాలతో ఎంతో సందడిగా ఆలయాలకు చేరుకుని తమ మొక్కులను చెల్లించి తమ సమస్యలను తీర్చాలంటూ వేడుకున్నారు.

## ఇల్లెందులో డెంగ్యూతో బాలిక మృతి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

స్టేషన్ బస్తీకి చెందిన బండ్ల రిషిత్(11) డెంగ్యూ జ్వరంతో మృతి చెందింది. బాలిక రిషిత గత వారం రోజులుగా డెంగ్యూతోపాటు టైఫాయిడ్‌తో అనారోగ్యానికి గురైన నేపథ్యంలో బాలిక తల్లి,తండ్రి కోటమ్మ, వెంకన్న ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స ప్రారంభించినప్పటికీ పరిస్థితి విషమంగా మారడంతో బాలికన మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. ఖమ్మంలోనూ బాలిక పరిస్థితి మెరుగుపడకపోవడంతో అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం తర్వాత హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆదివారం బాలిక మృతి చెందినట్లు తల్లిదండ్రులు రోదిస్తూ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, విషజ్వరాల నేపథ్యంలో పట్టణంలో అనేక మంది ఇబ్బం ది పడుతున్న నేపథ్యంలో అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. దోమల వ్యాప్తి విపరీతంగా ఉన్నప్పటికీ వాటిని నిర్మూలించేందుకు పురపాలక అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. పట్టణంలోని ఫాగింగ్ నిర్వహించడం లేదని ఫలితంగా దోమల వ్యాప్తి విపరీతంగా ఉందని వెంటనే అధికారులు డెంగ్యూలాంటి విషజ్వరాలను అదుపుచేసేందుకు పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో ఫాగింగ్ చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పకడ్బందీగా పద్మశాలి సంఘం రాష్ట్ర ఎన్నికలు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల నేపత్యంలో ఇల్లెందు పట్టణంలో సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో సంఘం ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికలకు సంబందించి ఎన్నికల కేంద్రాన్ని ఏర్పాటు చేసి బ్యాలెట్ బ్యాక్సులన ఏర్పాటు చేశారు. పట్టణంలోని పద్మశాలీలు రాష్ట్ర అధ్యక్షుడికి పోటీగా ఉన్న వారిలో అధ్యక్షుడి ఎంపికకు తమ ఓటు హక్కును నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీదేవి, పద్మశాలీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## గుండాలలో సర్దార్ పాపన్న జయంతి



గుండాల, ప్రభాతవార్త:

గుండాల మండల కేంద్రంలో సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలో సర్దార్ పాపన్న జయంతిని పురస్కరించుకుని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. గౌడ కులానికి చెందిన వాడైనప్పటికీ కులాలకు, మతాలకు అతీతంగా అందిరి అభ్యున్నతికై పోరాడిన ధీరుడని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు బత్తిని సాయన్న, యాసారపు తిరుపతి, బొంగు సిద్దయ్య, బుసనబోయిన సమ్మయ్య, నాగరాజు, రమేశ్, యాకయ్య, సురేశ్, రంజిత్, యాకయ్య, నగేశ్, శ్రీరామ్, సురేశ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకై ఇంటర్వ్యూలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలో వారసుల పిల్లలకు ఇచ్చే ఉద్యోగాల కోసం స్థానిక జీఎం కార్యాలయంలో ఇంటర్వ్యూలను ఆదివారం చేపట్టారు. ఈ మేరకు పట్టణంలోని జేకే ఉపరితలగని వారసత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న పలువురి వారసులకు ఏరియా పర్సనల్ డీజీయం జీవి.మోహన్‌రావు, పలువురు అధికారులు వారుసులతోపాటుగా కుటుంబ సభ్యులను ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా వారికి సంబందించిన విషయాలను నమోదు చేసుకున్నారు. అనంతరం వారసులను వైద్యపరీక్షలకోసం పంపించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పూర్ణచందర్, సీనియర్ పర్సనల్ మేనేజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత గుడికి విరాళం అందజేత

కేసముద్రం, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలోని బోడతండాలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మతల్లి గుడిలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల మొదటి రోజు ధనసరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న రూ.63వేలు తన వంతు విరాళంగా అందజేసారు. బోడతండాలో దుర్గమ్మ గుడిని కొత్తగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు ఆదివారం ఆ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఉపసర్పంచ్ అమ్మవారికి మొక్కుకొని కానుకగా ఆ మొత్తాన్ని సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఉపసర్పంచ్ వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కేసముద్రం, ఆగస్టు 18, ప్రభాతవార్త



కేసముద్రంలోని గీతాంజలి పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాల వేదికగా సమావేశమయ్యారు. గీతాంజలిలో 2003-04 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి చదివిన మిత్ర బృందం ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఆదివారం కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు కరిగిపోతున్న నైతిక విలువలను పెంచాలని పిల్లల్లో క్రమశిక్షణ దేశభక్తిని పెంచాలని సూచించారు. వివిధ వృత్తులలో స్థిరపడిన వారందరూ వారి వారి వృత్తులను ప్రేమించి అందులో అత్యున్నత స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ఘన యాదగిరి, గరినేపల్లి నరసింహస్వామి, కె సాయిలు, బి బాలరాజు, భూమటి నవీన్‌కుమార్, సిహెచ్ శ్రీనివాస్, బండారు నిర్మల, ఎల్ సంతోష్‌కుమార్, బి రవి, పూర్వ విద్యార్థులు వెలిశాల నవీన్, టి రాజు, ఎస్ సృజన్, రాజశేఖర్, ఎన్ ప్రవంతి, ఎస్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తనయులు

కేసముద్రం, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలని మహమూద్‌పట్నం శివారు కాలనీ తండాకు చెందిన పోలేపాక వీరస్వామి మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన విగ్రహాన్ని ఆదివారం కటుంబ సభ్యులు ఆవిష్కరించారు. వీరస్వామి మూడవ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన భార్య సరోజన, కుమారులు కమలాకర్, రాజుల ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. తమ కొరకు కష్టపడి తమ పట్ల ప్రేమానురాగాలు ప్రదర్శించిన తమ తండ్రి జ్ఞాపకార్థం రూ.లక్ష వెచ్చించి ఈ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీరస్వామి కూతుళ్లు స్వరూప, రమ, సునీత, గ్రామస్తులు ఎల్లయ్య, నరేష్, విజేందర్, నరేందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

కేసముద్రం, ఆగస్టు 18, ప్రభాతవార్త

కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి అశోక్, రావుల నవీన్‌రెడ్డిలు తెలిపారు. పట్టణంలోని హరిహర గార్డెన్‌లో ఆరోజు క్లబ్ సభ్యుడు మదిపెద్ది వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించనున్న ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని యువకులు రక్తదానం చేసేందుకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఈ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## కేసముద్రంలో సర్వాయి పాపన్న జయంతి

కేసముద్రం, ఆగస్టు 18, ప్రభాతవార్త



కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అమీనాపురంలోని కెజిఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఈ వేడుక ఏర్పాటు చేయగా సంఘం అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ వీరోచిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చీకటి వెంకట్రామనర్సయ్య, తండ వెంకన్న, బొగ్గుల నాగయ్య, కన్న యాకయ్య, చీకటి వేలాద్రి, సిహెచ్ వెంకన్న, ఎం రవీందర్, సిహెచ్ సమ్మయ్య, బి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి మండల మీడియా పాయింట్ అధ్యక్షుడిగా ఎలుక రాజు

హసన్ పర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల ప్రెస్ క్లబ్(మీడియా పాయింట్) నూతన అధ్యక్షుడిగా వార్త జాతీయ దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ ఎలుక రాజు సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హసన్ పర్తి మండలంలో పత్రికా విలేకరులుగా పనిచేస్తున్న సభ్యులు ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకో వడం జరిగింది. వరంగల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వరంగల్ ప్రెస్ క్లబ్ ఆదేశాల మేరకు ఈసీ మెంబర్ కె.సంజీవయ్య ఆధ్వ ర్యంలో ఈ ఎన్నికలు నిర్వ . ప్రధాన కార్యదర్శిగా గొల్లే రవీందర్, కోశాధికారిగా తాళ్లపల్లి స్వామి కుమార్, ఉపాధ్యక్షుడిగా నద్దునూరి బాబురావు, కార్యవర్గ సభ్యులుగా గద్దం సంపత్ కుమార్, కనుకుంట్ల సతీష్, కాందారి అనిల్ కుమార్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా కందుకూరి సంజీవయ్య, గౌరవ సభ్యులుగా సయ్యద్ అహ్మద్, నాయకపు సుభాష్ గౌడ్‌లను నియమించుకున్నట్లు అధ్యక్షుడు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారని అధ్యక్షుడు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన మండలంలోని పత్రిక మిత్రులకు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యుత్ మోటారు చోరీ

కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త

కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన ఇర్ప జయమ్మ అనే రైతు భూర్కపల్లి వాగు సమీపంలో తనకున ఎకరం పొలం వద్ద మోటర్ పెట్టి వ్యవసాయం సాగు చేస్తున్నామని,శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మోటర్ ను దొంగిలించినట్లు తెలిపారు.ఆదివారం ఉదయం మోటర్ వేయడానికి వెళ్లగా మోటర్ మాయమై ఉన్నట్లు తెలిపారు.గతేడాది కిందట కూడా దుండగులు మోటర్ దొంగలించినట్లు బాధితురాలు జయమ్మ వాపోయారు.అప్పులు చేసి మరో మోటర్ తీసుకుంటే మళ్ళీ శనివారం రాత్రి దొంగలు ఎత్తుకెల్లారని వాపోయారు.వరుస మోటర్ల దొంగతనాలతో వ్యవసాయం చయడానికి అప్పులు చేయాల్సి వస్తుందని బాధితురాలు బోరున విలపించారు.మండల కేంద్రంలో సీసీ కెమరాలు,పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్ చేస్తే మండలంలో ఇలాంటి సంఘటనలు తగ్గుతాయాని గ్రామస్థులు వాపోతున్నారు.

## మురళి ఆశయ సాధన కై పోరాడుదాం



కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త

విప్లవోద్యమ దళపతి మురళి ఆశయ సాధనకై పోరాడుదాం అని ఇఫ్ట్ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు అన్నారు.మురళి 22 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పాలడుగు కృష్ణ స్మారక భవనంలో మురళి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ మురళి రోళ్లగడ్డ అడవుల్లో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో నేల కొరిగాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాసర్ల లక్ష్మయ్య,పింగిలి యాదయ్య,పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి పోలింగ్



కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి భూర మల్లేశం, వల్లకాటి రాజ్‌కుమార్‌లు పోటీలో ఉన్నారు. దేశంలోనే ఓట్ల ద్వారా ఎన్నిక నిర్వహించడం ఇది మెదటిదని కొత్తగూడ మండల అధ్యక్షులు కుసుమ రాజన్‌బాబు అన్నారు.ఆదివారం కొత్తగూడ మండల కేంద్రంలోని హిరోషోరూం లో ఎన్నికల కమిషన్ ఆదారంగా నిర్వహించామని అన్నారు.మండలంలో 200 ఓట్లు ఉన్నాయని అందులో పోలింగ్ అయినవి 192 ఓట్లు అయ్యాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు నేడు హైదరాబాద్ లో ఉంటాయని అన్నారు.

## కన్నుల పండువగా ముత్యాలమ్మ తల్లికి బోనాల సమర్పణ

మేళ్లచెరువు ఆగస్టు 18 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాలలో శ్రావణ ఆదివారం ముత్యాలమ్మ తల్లి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మేళతాళములతో, భజన కోలాటములతో, దైవనామ స్మరణతో ముత్యాలమ్మ తల్లికి కన్నుల పండువగా బోనాల సమర్పణ కార్యక్రమాలను నిర్వహించారు.

# ఇక్కడ రహదారుల ఆక్రమణలు మామూలే

**మొద్దు నిద్రలో ఆర్ అండ్ బి శాఖ- డ్రైనేజీలు దాటి వచ్చిన చిరు వ్యాపారులు - స్టేషన్ రహదారిలో ట్రాఫిక్ జామ్ సమస్య**





*కారేపల్లి, ఆగస్టు 18,, (ప్రభాతవార్త) :* రహదారులను పరిరక్షించాల్సిన ఆర్ అండ్ బి శాఖ మొద్దు నిద్రపోతుంటే ఆక్రమణదారులు యదేచ్చగా తమ నిర్మాణాలు కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో కొనసాగిస్తున్నారు కారేపల్లి రహదారి దుస్థితి చూసి గతంలో ఎంపీడీవో చంద్రశేఖర్ చరవతో డ్రైనేజీ పూడికతో పాటు అక్రమ నిర్మాణాలు తొలగించిన విషయం విధితమే అయితే గ్రామపంచాయతీ సరైన చర్యలు తీసుకోకపోవడం ఆర్ అండ్ బి అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఎప్పటిలాగే రహదారి ఆక్రమణలు షరామాములు అయిపోయాయి ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారి మార్గంలో కూరగాయల దుకాణాలు చిరు వ్యాపారులు రహదారి మార్గంపైనే విక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది రహదారులపై ఆక్రమణలను తొలగించాల్సిన పంచాయితీ సిబ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉదాసీనత గా వ్యవహరించడంతోని ఈ సమస్య ఉత్పన్నమవుతుందని విమర్శలు వస్తున్నాయి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయతీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్లే ప్రయాణికులు స్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది ఇకపోతే రహదారి మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతోర విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడంతోపాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో రాకపోకలకు మార్గం సుఖమమైంది అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం వద్ద కూరగాయల దుకాణం ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల ముందు కట్టడాలు డ్రైనేజ్ దాటి ఏర్పాటు చేశారు ఇకపోతే జిల్లా పరిషత్ పాఠశాల ముందు భాగంలో చిరు వ్యాపారులు మరల బండ్లు ఏర్పాటు చేసి వ్యాపార కార్యక్రమాలు ప్రారంభించారు పాఠశాల కాలేజీ రహదారి ముందు ప్రతినిత్యం వందలాది మంది విద్యార్థులు కాలేజీకి వెళ్తూ ఉంటారు దీంతో మరొకసారి రహదారి మార్గం పై ప్రయాణం కష్టతరంగా మారింది కాగా హై స్కూల్ ఎదురుగా ఇవాళ డ్రైనేజీ పరిసరాల్లో పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో చెత్తాచెదారం అడ్డుగా వచ్చి డ్రైనేజీ వాటర్ నిలిచిపోతుంది దీంతో ఈ ప్రాంతాల్లో దోమల తీవ్రత అధికం కావడంతో పాటు దుర్గంధం వెదజల్లుతుంది ఈ పరిస్థితి ఇలా ఉంటే రహదారులు భవనాల శాఖ సిబ్బంది గానీ పర్యవేక్షించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని విమర్శలు వస్తున్నాయి కనీసం జరిమానాలు వేయటం కూడా గ్రామపంచాయతీ విస్మరించిందంటే అర్థం చేసుకోవాలి ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలువురు ఆత్మానదారులకు నోటీసులు ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గతంలో మాదిరాగానే మరలా రహదారిపైకి ఆక్రమణలు వస్తూనే ఉన్నాయి ఇప్పటికైనా మండల అధికారులు గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని డ్రైనేజీల ఆక్రమణను స్టేషన్ బజారు రహదారి మార్గంలో వాహనాల రాకపోకులకు అంతరాయం కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఐలయ్య జన్మదిన వేడుకలు



*కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :* కారేపల్లి మండల సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్, శ్రీ వెంకటేశ్వర దేవలయ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ స్వయంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐలయ్య సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉంటూ అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. మండల అభివృద్ధి కోసం ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని, కొనియాడారు. ఐలయ్య నిండు నూరేళ్ల ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులకు నోటీసులు



*కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :* కారేపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి రోడ్డుకు ఇరువైపులా భూఆక్రమణలు చేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టిన పలువురికి ఆదివారం నోటీసులు ఇచ్చినట్లు సింగరేణి పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ తెలిపారు కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు తొలివిడతగా పలువురికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, రెండవ విడతగా తిరిగి నోటీసులు ఇచ్చామన్నారు. రోడ్డు స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా నిర్మించుకున్న నిర్మాణాలను ఎవరికి వారే స్వచ్ఛందంగా తొలగించుకోకపోతే ఈ సారి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సందర్భంగా కార్యదర్శి తిలక్ హెచ్చరించారు అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియరన కళాశాల వద్ద పెరిగిన ముళ్ళపొదలను పిచ్చి మెక్కలను తొలగించి, శుభ్రం చేయించినట్లు తిలక్ కిషోర్ కి తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కొక్క గ్రామంలో వందల సంఖ్యలో జ్వర పీడీతులు

## కొణిజర్ల మండలంలో జ్వరంలో ఒకరు మృతి

*కొణిజర్ల, ఆగస్టు 18,, (ప్రభాతవార్త) :* మండల పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో విపరీతంగా దోమలు ప్రబలి ప్రజలపై ప్రతాపం చూపడంతో ఎక్కడి కక్కడ ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్న దుస్థితి కొణిజర్ల మండలంలో గ్రామాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ఇదిలా ఉండగా మండల పరిధిలోని తనికెళ్ల గ్రామానికి చెందిన పెద్దమల్ల శ్రీనివాసరావు వయసు 50 గత వారం రోజులగా వైరల్ జ్వరముతో బాధపడుతూ ఖమ్మంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ, పరిస్థి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినాడు జ్వరం బారిన పడి చనిపోయాడనే వార్త బయటికి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్న



పరిస్థితి నెలకొంది సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో ఫీవర్ సర్వే చేయించి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించవలగున చర్యలు తీసుకొని, గ్రామాల్లో నెలకొన్న అపరిశుభ్రత పారిశుధ్యాన్ని తొలగించి దోమలను నివారించి ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మండలంలో ఎమ్మెల్యే దాసునాయక్ పర్యటన



*కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :* కారేపల్లి మండలంలో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా బొజ్జాయిగూడెం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకునిప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడే ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు గాదెపాడు గ్రామానికి చెందిన జంపాల వెంకటేశ్వర్లు, రమణ ల కుమారుడు వివాహ రిసెప్షన్ కు హాజరై, నూతన వధూవరులు గౌతమ్, శ్రీ మిశ్రీత లను ఆశీర్వదించారు. కారేపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కారేపల్లి వై ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు తేళ్ల శ్రీను మేన కోడలు రంజని మనోజ్ వివాహ వేడుకలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పోలంపల్లి మాజీ సర్పంచ్ గుగులోత్ స్వ తండ్రి గుగులోత్ రాంజీ దశదిన కర్మకు, విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రాంబాబు తండ్రి నాగేశ్వరరావు దశదిన కర్మలకు హాజరై వారి చిత్రపటాలకు పూలతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పెద్దబోయిన ఉమాశంకర్, సొసైటీ డైరెక్టర్ బాణోత్ హీరాలాల్, నాయకులు గుగులోత్ భీముడు, మేదరి టోని, మేదరి రాజా మాణిక్యారం మాజీ ఉపసర్పంచ్ భూక్యా చాందిని, షేక్ గౌస్ పాషా, షేక్ మజీద్ పాషా, ధారావత్ వినోద్, గుగులోత్ మంగ్యా, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



*కారేపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :* కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు భూక్యా తిలక్ కిషోర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదారం పంచాయతీ కార్యదర్శి బాణోత్ నరేష్, మండల పరిషత్ సిబ్బంది సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి మరమ్మత్తులు చేయించండి



తల్లాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరు భారీగా రోడ్డుపై ప్రవహించి మండల పరిధిలోని కేశవాపురం గ్రామం ఎంట్రన్స్ లో ఉన్న ఆర్అండ్బి రోడ్డు సగం కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ రహదారిపై భారీ వాహనాల రాకపోకలు బంద్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. వైరా, తల్లాడ ప్రాంతాలకు వెళ్ళాలంటే ప్రధానంగా ఈ రహదారిపై నుంచే వెళ్ళాల్సి ఉంది. రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారి 20 రోజులు అవుతున్నా ఆర్అండ్బి అధికారులు కాని, ప్రభుత్వ అధికారులు కాని స్పందించని పరిస్థితి నెలకొంది. ప్రజలు ఈ రహదారిపై ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోకముందే వెంటనే మరమ్మత్తులు చేసి తగు చర్యలు తీసుకోవాలని, లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె. లాల్మియా, ఉప్పెన నతానీయేలు, రాజు, యేసు, పుల్లయ్య, రాము, సాకేత్ తదితరులు కోరారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



తల్లాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ పాపన్నగౌడ్ జాతి కోసం ఎంతో శ్రమించారని, ఆయన పేరు మీద తల్లాడలో భవనం నిర్మించాలని గౌడ సంఘం నాయకులు నాసగోని సురేష్బాబు, రావుల గోపి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, పెరిక శ్రీను, కృష్ణ, కృష్ణార్జున్, సత్యం, పెరిక పండు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు ఏఈఓ నాగుల్మీరా బదిలి

తల్లాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త

తల్లాడ ఏఈఓ గురుమూర్తి, బిల్లుపాడు ఏఈఓ షేక్ నాగుల్మీరా, కుర్నవల్లి ఏఈఓ నాగేశ్వరరావు బదిలీ అయ్యారు. గత ఏడున్నర సంవత్సరాల నుండి ముగ్గురు తల్లాడ మండలంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. గత ప్రభుత్వం గ్రామ స్థాయిలో వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం కోసం గ్రామాల్లో రైతు వేదికల నిర్మాణం చేపట్టి, స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకుంది. రాజకీయ చైతన్యంతో పాటు వ్యవసాయంపై పూర్తిగా అవగాహన ఉన్న గ్రామాల్లోనే ముగ్గురు ఒకేసారి బదిలీ కావడంతో రాబోయే అధికారులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



## గౌరిగూడెంలో రూ.30 వేల దుప్పట్లు పంపిణీ



సత్తుపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గౌరిగూడెం ఎస్టీ కాలనీలో ఎస్టీలకు ఆ గ్రామ అగ్రనాయకుడు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి కేశవరెడ్డి 30 వేల రూపాయాల విలువగల దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దమ్మపేట ఎండిఓ భీమిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ మనం ఏది పొందిన సమాజం నుండే తిరిగి సమాజానికి ఎంతో కొంత చెయ్యాలని దానికి కేశవ రెడ్డి అమలు అమలు చేశారని ఆయన సేవలను అభినందించారు. అనంతరం కేశవరెడ్డి మాట్లాడుతూ నార్వేలో ఉంటున్న తన కూతురు, అల్లుడు దివిజ ప్రభాకర్రెడ్డిల కుమారుడు తన మనుమడు గాదె ఇషాన్ మూడవ పుట్టిన రోజు సందర్భంగా దప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మందపాటి ముత్తారెడ్డి, గాదె ఎ ంకటరెడ్డి, దేవగిరి కేశవరెడ్డి, గుంటూరు శివ శంకర్రావు, మేరున సత్యనారాయణరెడ్డి, మందపాటి చెన్నారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ప్రకాశరావు, బోడేపూడి బాబు, సాంబశివారెడ్డి, నిరంజన్ రెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బెటాలియన్లో ముగిసిన తీజ్ పండుగ



సత్తుపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం బి. గంగారం 15వ గిరిజన బెటాలియన్లో గిరిజనులు సాంప్రదాయకరంగా చేసుకునేటువంటి తీజ్ పండుగ వేడుకలు ఎనిమిది రోజుల అనంతరం 9వ రోజు ఆదివారంతో దిగ్విజయంగా ముగిసింది. గిరిజన తండాలో ఆడపిల్లలు పెళ్లికాని వయసులో ప్రత్యేకంగా జరుపుకునే పండగ తీజ్ పండుగ . కాలం మారుతున్నా బంజారాలు మాత్రం తమ సంస్కృతి, సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. తీజ్ తమ్ముళ్ళ అనుబంధాలు,బాబా మరదళ్ల అల్లరి చేష్టలు ఉంటాయి. ఈ పండుగ వేడుకలు తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ పండుగ చూసేందుకు బతుకమ్మ పండగను పోలి ఉంటుంది. ఈ పండుగ వేడుకల్లో గోధుమ

మొక్కలను 8 రోజుల పాటు పూజించి 9వ రోజు నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెటాలియన్ కమాండెంట్ పీజే చటర్జీ, అ సిస్టెంట్ శ్రీధర్రాజు, అడిషనల్ కమాండెంట్ శ్రీధర్ రాజా, ఆర్ఐలు లెనిన్బాబు, జానయ్య, భాస్కర్, సాయిబాబా, వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐలు నాగేశ్వరరావు, సాయి కుమార్, కమిటీ మెంబర్ నాగేశ్వరరావు, రాజు, విజయ్ కుమార్, సక్రం, హెడ్ కానిస్టేబుల్స్ హేమ్లా, వినోద్, హరి, వెంకన్న, మరియు బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన కూలీలు

కల్లూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



తల్లాడ మండలం, అన్నారుగూడెంలో సుమారు పది మంది కూలీలు ఓ రైతు పొలంలో కూలికి వెళ్ళి మందు గుళికలు చల్లారు. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో అంబులెన్స్లో కల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరినట్లు వైద్యులు నవ్యకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పొలాల్లో మందు గుళికలు, ఎరువులు చల్లేటప్పుడు, పురుగు మందులు స్రే చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సర్దార్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



పెనుబల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెనుబల్లిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను ఆదివారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోకపోతే పోరాటమే



పెనుబల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని పార్థసారథిపురం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు నకిలీ విత్తనాల బారిన పడి మోసపోయిన రైతులను పరామర్శించారు. విత్తులు లేకుండా బెండ్లతో ఈనిన మొక్కజొన్న చేలను పరిశీలించారు. అనంతరం గాయం మాట్లాడుతూ మోసం చేసిన వ్యాపారులపై, విత్తన కంపెనీపై అధికారులు చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని లేకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, శివరావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పణ



కల్లూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

శ్రావణ మాసం సందర్భంగా కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోళ్ళను బలిస్తూ బోనాలను అమ్మవారికి సమర్పించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం రెండో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు కోళ్ళతోపాటు పూలు, పండ్లు, అన్న ప్రసాదాలు సమర్పించి, పూజలు చేశారు. కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండితో పాటు చిన్నకోరుకొండి, చెన్నూరు, లింగాల, పలు గ్రామాలలో భక్తులతో ముత్యాలమ్మ ఆలయాల వద్ద సందడి నెలకొంది.

# అర్హులైన రైతులు అందరికి రుణమాఫీ వర్తింప చేయాలి

## - రైతు సంఘం జిల్లా నాయకుడు రచ్చ డిమాండ్

***నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:***
వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అర్హులైన రైతులు అందరికి వెంటనే రుణమాఫీ పథకంను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు, నేలకొండపల్లి మండల తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి, స్దానిక మాజీ ఎంపిపి రచ్చ నర్సింహరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో రచ్చ నర్సింహరావు మాట్లాడుతూ ఆగస్టు 15 నాటి కల్లా రైతులు అందరికి రుణమాఫీ నుంచి విముక్తులను చేస్తామని చెప్పి తీరా కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ ఇవ్వలేదని ఆయన చెప్పారు. రైతుల అకౌంట్‌లో ఉన్న పేరులో చిన్న అక్షరం తప్పు ఉన్నా ఆయా రైతులను అర్హుల జాబితా నుంచి ప్రక్కన పెట్టడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. రెండు లక్షలు పైగా ఉన్న రైతులను జాబితా నుంచి తప్పించారని, రెండు లక్షలకు పైగా ఎంత రుణం ఉన్నా అట్టి రుణాన్ని వెంటనే రైతు చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తు ఒదనే నిభందన పెట్టడం సరైనదా అని ఆయన అన్నారు. రైతుకు బ్యాంక్‌కు మధ్యవర్తిగా ప్రభుత్వం రుణ వసూళ్ళకు ఏమైనా బాధ్యత తీసుకుందా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చే రెండు లక్షలు రుణమాఫీ ఇస్తే మిగిలిన రుణం అమౌంట్‌ను వసూలు చేసుకునే బాధ్యత బ్యాంక్‌లదేనని ఆయన చెప్పారు. వేల కోట్ల రూపాయిల బకాయిలను బడా కార్పోరేట్ కంపెనీలు ఎగవేసి పోతున్నా ఏమాత్రం పట్టించుకోని ప్రభుత్వాలు రైతుల రుణమాఫీ పథకం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచి పద్దతి కాదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం పైనే ఎంతో ఉందని ఆయన తెలిపారు.

# సీతారామ ప్రాజెక్ట్ టూ పాలేరు రిజర్వాయర్ అనుసంధానం పనులు పూర్తి చేయాలి

## -డిపిఆర్‌లో లేని ఏన్కూర్ కెనాల్ పనులు నిల్పి వేయాలి
## -టిడిపి పాలేరు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ డిమాండ్



***నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:***
సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు పాలేరు రిజర్వాయర్‌కు చేర్చే విధంగా అనుసంధానం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. డిపిఆర్‌లో లేని లింక్ కెనాల్‌ను ఏన్కూర్ వద్ద త్రవ్వి మరల సాగర్ కాలువ ద్వారా సత్తుపల్లి ప్రాంతానికి నీరు తరలించే ప్రయత్నాలను వెంటనే నిలిపి వేయాలని ఆయన చెప్పారు. పాలేరు రిజర్వాయర్ ద్వారానే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని ఆయన చెప్పారు. ఆదివారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మూటాపురం గ్రామంకు చెందిన ఏలూరి శ్రీనివాసరావును ఆయన పరామర్శించారు. అలాగే, నాచేపల్లి గ్రామంకు చెందిన రాయల సీతమ్మ మృతిని పురస్కరించుకుని జరిగిన దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం తెలిపి పరామర్శించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభలుతున్న విష జ్వరాలను వెంటనే నివారించే చర్యలను అధికారులు చేపట్టాలని ఆయన చెప్పారు. ఇందు కోసం అన్ని గ్రామాలలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. అర్హులైన రైతులు అందరికి తెల్ల రేషన్‌కార్డుతో సంభందం లేకుండా రుణమాఫీ అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా, మండల నాయకులు మల్లెంపాటి అప్పారావు, నల్లమాసు మల్లయ్య, పావులూరి వెంకటేశ్వరరావు, పాలడుగు కృష్ణప్రసాదు, రాయల కోటేశ్వరరావు, పచ్చా సీతారామయ్య, పచ్చ జనార్దన్, గారపాటి ప్రసాదు, రాయల వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి





***కామేపల్లి, ప్రభాతవార్త:***
తెలంగాణ తొలి బహుజన చక్రవర్తిగా చరిత్రకెక్కిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లి లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం మండల ఉపాధ్యక్షులు మట్ట ఉప్పలయ్య ఆధ్వర్యంలో గ్రామ గౌడ సంఘం సారథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరంకుశత్వాన్ని ఎదిరించిన ఆత్మగౌరవ ప్రతీక, వీరాధి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఘనంగా నిర్వహించిన 374వ, జయంతి కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, కేశగాని శ్రీనివాస్, బండి నరసింహారావు, కేశగాని నాగయ్య, జుజ్జురి సత్యనారాయణ, అనగాని అప్పయ్య, డాక్టర్ పూజల శివకృష్ణ, దొంతు వాసు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ కులస్తుల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని, అర్హులైన వారికి పెన్షన్ అందించి ఆదుకోవాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే గ్రామ గ్రామాన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

# ముచ్చర్ల బోనాల ఉత్సవాలు







***కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:***
కామేపల్లి మండలం ముచ్చర్ల లో బోనాల ఉత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా బోనాల ఉత్సవంను గ్రామస్తులు, మహిళలు సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలను సమర్పించారు. పంటలు సమృద్ధిగా పండాలని, ఎలాంటి అంటువ్యాధులు ప్రబల కుండా చూడాలని గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు కామేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరరావు, వోతుకూరి సీతయ్య, ధనారి బాలరాజు, బత్తుల సీతారాములు, శ్రీను, లక్ష్మీనారాయణ, రామ్మూర్తి, సత్యనారాయణ, చిల్ల కోటేశ్వరరావు, చిల్లా శ్వేత తదితరులు పాల్గొన్నారు. కాగా బోనాల ఉత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్



***నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:***
బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని పలువురు గౌడ సంఘం నాయకలు ఘనంగా కొనియాడారు. ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు పట్టణ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటంకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, స్దానిక మండల పరిషత్ కార్యాలయం నందు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, కాసాని లింగయ్య, మేకపోతుల సురేష్, తాతా హనుమంతరావు, కాసాని సత్యనారాయణ, మల్లారపు నర్సింహరావు, హరి సత్యబ్రహ్మం, అనంత సత్యనారాయణ, రోషయ్య, హరికృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, బహుజన నాయకులు మోర మల్లయ్య, కొలికపొంగు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజుకు చేరిన ఆమరణ నిరాహారదీక్ష



***నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:***
దివ్యాంగుల హక్కుల చట్టం అన్ని పోలీసు స్టేషన్‌లలో పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టిడిజేఏసి అధ్యక్షుడు పివి చలమయ్య నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన ఆమరణ నిరాహరదీక్ష ఆదివారం నాటికి రెండవ రోజుకు చేరింది. దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు గత పది రోజులుగా నిరసన దీక్షలు ఆంధోళనలు చేపట్టినా ప్రజాప్రతినిధులు కానీ, జిల్లా అధికారులు కానీ ఎవ్వరు స్పందించక పోవడంతో టిడిజేఏసి అధ్యక్షుడు పివి చలమయ్య నిరసనదీక్షలను కాస్తా ఆమరణ నిరాహరదీక్షగా చేపట్టడం గమనార్హం. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల చట్టంను పోలీసు స్టేషన్‌లో అమలు చేయాలని కోరుతూ టిడిజేపి నాయకుల బృందం నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్‌కు వినతిపత్రం అందచేసారు. ఈ నిరసనదీక్షా శిభిరంలో టిడిజేఏసి ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, నాయకులు గడిపూడి భాస్కరరావు, ఎర్రం రామారావు, ఆకం లక్ష్మీ, కొరివి వీరన్న, వేమూరి నాగమణి, తోళ్ళ నాగులు, మీరా, పుల్లయ్య, హుస్సేన్, రామకృష్ణ, దేగల వేణు, శ్రీనివాసరావు, తిరపతమ్మ, వెంకటేశ్వర్లు, లింగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖకు అవినీతి చెదలు



**-కాసులకు కక్కుర్తి**

**- అక్రమాలకు అనుమతులు**

**-జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని సరెండర్ చేసిన కలెక్టర్**

ఖమ్మం
ఆగష్టు 18, ప్రభాతవార్త

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అవినీతి చెదలు పట్టింది. హాస్పిటల్‌ల ఏర్పాటుకు, రోగ నిర్ధారణ కేంద్రాలకు, సంతాన సాఫల్య కేంద్రాలకు కనీస సౌకర్యాలు ఉన్నాయా...? లేవా, అనేది కూడా చూసేది లేదు. తనిఖీల పేరుతో డబ్బు దండుకోవడం పరిపాటిగా మారింది. జిల్లాలో ఈ ఆరోగ్య శాఖకు సోకిన అంతుచిక్కని వ్యాధికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఎట్టకేలకు శస్త్ర చికిత్సలు ప్రారంభించారు. ఇప్పటికైనా ఈ శాఖకు సోకిన అవినీతి క్రిమికీటకాలు అంతరించిపోతాయా అనేది మున్ముందు చూడాల్సిందే...!**

పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.మాలతిని సరెండర్ చేస్తూ, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శనివారం సాయంత్రం సర్క్యులర్‌ను విడుదల చేశారు. పలు ప్రైవేట్ హాస్పిటల్‌లకు విచారణలో వెల్లడయిందని తెలుస్తోంది. మాలతి రిటైర్మెంట్ మరో రెండు నెలలు ఉండగా, విచారణ ఉచ్చు బిగుసుకోవడం గమనార్హం. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా అదనపు బాధ్యతలను క్షయ నివారణ అధికారి సుబ్బరావుకు అప్పగిస్తూ సర్క్యలర్‌ను విడుదల చేశారు.

**-వైద్య ఆరోగ్యశాఖలో అన్ని అక్రమలే...!**

జిల్లా వైద్య డిప్యూటీ అధికారిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి, నోటీసులు జారీ చేయడం అమరుసటి రోజే అనుమతులు ఇవ్వడంలో వీరు ఘనపాటి. ఫార్మసీకి, అర్హులైన డాక్టర్లచే వైద్యం చేయడం లేదని, అపరిశుభ్రత లోపించిందని, ఫైర్ సేఫ్టీ లేదని... ఇతరేతర కారణాలతో భయబ్రాంతులకు గురిచేస్తు అమ్యామ్యాలకు అలవాటుపడి అవి అందగానే అన్ని సక్రమమేనని సర్టిఫికేట్ జారిచేయడం వీరికి పరిపాటిగా మారిందని విమర్శలు ఉన్నాయి. ఇటీవల అబార్షన్‌లు, లింగ నిర్ధారణ యథేచ్ఛగా సాగుతున్న పర్యవేక్షణ లేదని అపవాదును మూటగట్టుకున్నాడు. హాస్పిటల్స్ పై ఎవరైనా జిల్లా వైద్యా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే, అవెంటనే హాస్పిటల్ మేనేజర్మెంట్‌కు సమాచారం ఇవ్వడంలో దిట్టగా పేరుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిపై నమ్మకం కోల్పోయిన పలువురు, ఫిర్యాదును నేరుగా జిల్లా కలెక్టర్‌కు అందిస్తున్నట్లు సమాచారం. కోవిడ్ టైమ్‌లో అనేక అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అక్రమాల పర్వం వెలకట్టలేనిది. జిల్లా వైద్యాధికారి ఏకంగా ఆశాఖను ముందుండి అవినీతి మరకలు లేకుండా నడిపించాల్సిన ఉన్నతిధికారులే లంచవతారం ఎత్తడం గమనార్హం. కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్, ఖమ్మంతో పాటు వివిధ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు లేకుండా నడిపిస్తున్నారు. ఖమ్మంలో సంతాన సాఫల్య కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. వాటిపై నియంత్రణ కరువైనది. సంతానం లేని మహిళల బలహీనతను ఆసరాగా చేసుకుని లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారు. అలాగే రోగనిర్ధారణ పరీక్ష కేంద్రాలు అపరిశుభ్రత నిలయలుగా మారాయి. వాటిల్లో అర్హులైన నిపుణలతో కాకుండా అనర్హులతో కొన్నింటిని నిర్వహి స్తూ, రోగ నిర్ధారణ పరీక్షల ఫలితాలలో రోగులను అయో మయానికి గురిచేస్తున్న రక్తాన్ని డబ్బులుగా పిండే స్తున్నారు. ఈ కేంద్రాలు కొన్ని బ్రోకర్లను ఏర్పాటు చేసుకుని కమీషన్‌ల కోసమే నిర్వహిస్తున్నారు. రక్తం ఓచోట తీసి, పరీక్షలు వేరే దగ్గర చేస్తూ లాభాపేక్షగా నడిపిస్తున్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్య నేరం. ఐనప్పటికీ చట్టాన్ని అమలు చేసే అధికారి లేకపో వడంతో ఇష్టానుసారంగా నడుస్తున్నాయి. ఇటీవల కొన్ని హాస్పిటల్‌లో వైద్య విద్యతో సంబంధం లేని దళారులను నియమించుకుని, హాస్పిటల్‌లను ఏర్పాటు చేసి వ్యాపార కేంద్రాలుగా నడుపుతున్నారు. హాస్పిటల్‌లో కొన్ని రోగులతో కిటకిటలాడుతున్నాయి. మరుగు దొడ్లు, తాగు నీటి సౌకర్యం కూడా సరిపడా లేక, రోగులు అవస్థలు పడుతున్నారు. కొన్ని హెర్బల్ క్లినిక్, కేరళ, ఆయుర్వేద వైద్యాల పేరుతో కొత్త అవతారాలు ఎత్తి, నవీన వైద్యం పేరుతో గల్లీలో ఏర్పాటు చేస్తున్నారు. వాటికి అనుమతులు లేవు. వాటిని సర్వరోగ నివారణ కేంద్రాలుగా ఏర్పాటు చేసి రోగులను దోచుకుంటు న్నారు. వీటిపై ఎవరిపై అజమాయిషీ లేకపోవడంతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌లను తనిఖీ చేయగా డాక్టర్ల నుంచి సిబ్బంది వరకు సమయ పాలన పాటించడం లేదని, రోగుల ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తేలడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లతో జనం అల్లాడుతుండగా.. ఆ శాఖను నడపించాల్సిన ఉన్నతాధికారులు అవినీతి మత్తులో జోగడం జిల్లా కలెక్టర్‌కు ఆగ్రహాన్ని తెప్పించింది. దీంతో కలెక్టర్ ఆ శాఖను గాడిలో పెట్టె పనిలో నిమగ్నమై ఉన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి కాజా శరత్‌ను జిల్లా కాలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఎన్‌ఎస్పీ గెస్ట్ హౌజ్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్క అందించారు. హైకోర్టు న్యాయమూర్తితో కలెక్టర్ కొంత సేపు



ముచ్చటించారు.

## శోభాయమానంగా ముత్యాలమ్మ తల్లి జాతర

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని డబ్ల్యూఎల్ రేగుబల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ జాతర శోభాయమానంగా సాగింది. అనేకమంది భక్తులు అమ్మవారిని సేవించి మొక్కలను సమర్పించుకున్నారు. శివశక్తుల పూనకాలు భక్తులను తన్మయత్వానికి గురి చేసింది. చిన్నారుల అల్లర్లు జాతరలో సందడి వాతావరణాన్ని తలపించింది. హిందు సంఘం అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు జాతరను తిలకించి అమ్మవారి సేవలో తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు



వెంకటరత్నం, పిట్టా పూర్ణయ్య, బర్ల నాగేశ్వరరావు, బిక్షం, సావిత్రి రాణి, శాంతమ్మ, రమణ, యువతి, యువకులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ అని భద్రాచలం ఐటిడిఏ పీవో బీ.రాహుల్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసీ గ్రామాలలోని అన్నా చెల్లెలు, విద్యార్థిని, విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని తెలిపారు. నాకు



నీవు రక్ష, నీకు నేను రక్షణ ఇద్దరం కలిసి దేశానికి రక్ష అనే సోదరీ, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364